TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 145 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఏప్రిల్ 25, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## ఆళ్లగడ్డలో పుంజుకుంటున్న.. భూమా మార్క్

- ప్రజల మద్దతుతో ఎన్నికల్లో ముందుకెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిల ప్రియ
- భూమా కుటుంబానికి టిడిపి కంచుకోటగా మారిన ఆళ్లగడ్డ
- గత కొన్ని ఏళ్లుగా కీ.శే. భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి లదే విజయ
- నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన భూమా ఫ్యామిలీ
- తల్లిదండ్రుల అడుగుజాడల్లోనే తనయ, తనయుడు
- రాష్ట్ర రాజకీయాల్లో భూమా అఖిల ప్రియ... జిల్లా రాజకీయాల్లో భూమా విఖ్యాత రెడ్డి అరంగేట్రం
- ప్రజా సమస్యల పై పోరాడుతూ... ప్రజల పక్షాన ముందుకెళ్తున్న భూమా అఖిల ప్రియ, భార్గవ్, జగత్ విఖ్యాత రెడ్డి
- 2024 గెలుపే లక్ష్యంగా పయనం





**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో దివంగత భూమా దంపతులు భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి అంటే ఓటమిని ఎరుగని వారని ప్రజలందరికీ తెలుసు. వారి రాజకీయ జీవితం అందరికీ ఆదర్శం. ప్రజా సమస్యల పరిష్కారంలో వారు ఎల్లప్పుడూ ముందుంటారు. కష్టం వచ్చిందని భూమా ఇంటి తలుపు తడితే మేమున్నామని భరోసా కల్పిస్తూ అండగా నిలబడతారు. భూమా దంపతుల అకాల మరణాన్ని ప్రజలు నేటికీ జీర్ణించుకోలేక ▶ (మిగతా 2వ పేజీలో..)

## ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరో

- ఏడాదికొకరిని నియమించే యోచన
- మధ్యప్రదేశ్ ప్రచారంలో మోడీ ఎద్దేవా

**భోపాల్, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

'ఇండియా' కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది తేలకపోవడంతో ఏడాదికి ఒకరిని ప్రధాన మంత్రి చేసే ఆలోచనలో ప్రస్తుతం విపక్ష కూటమి ఉన్నట్టు తెలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్ లోని బేతుల్‌లో బుధవారంనాడు ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. ప్రధాని కుర్చీలో ఏడాదికో ప్రధానిని నిలపాలనే ఆలోచనలో ఇండియా కూటమి ఉన్నట్టు కథనాలు వస్తున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో చేయాల్సిన పనులపై తాను కసరత్తు చేస్తుంటే, విపక్ష కూటమికి ప్రధాని అభ్యర్థిని కూడా ప్రకటించ లేకపోయిందన్నారు. ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనేది దేశానికి తెలియాలి. మావైపు నుంచి పదేళ్ల ట్రాక్ రికార్డుతో మోదీ మీ ముందే ఉన్నారు. విపక్షాలు పీఎం ఫేస్ కోసం వెతికి ఒక్కరినీ ఎంచుకోలేకపోయాయి. ఏడాదికో ఒకరిని ప్రధానిని చేసే ఆలోచన



జరుగుతోందని మీడియాలో ఇప్పుడు కథనాలు వస్తున్నాయి. అంటే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు అవుతారు. అప్పుడు దేశానికి ఏం జరుగుతుంది?' అని మోదీ ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి పీఎం ఫార్ములాపై మోదీ మరింత లోతుగా మాట్లాడుతూ, ఏడాదికో ప్రధాని ఫార్ములా అంటే ప్రధాని కుర్చీని వేలానికి పెట్టడమే అవుతుందన్నారు. 'ఒక వ్యక్తి కుర్చీలో కూర్చుంటారు. ఆయన ఏడాది పదవీకాలం పూర్తయ్యేంత వరకూ తగ్గిన నలుగురు వేచిచూస్తుంటారు. ఇది చాలా భయానక ప్రతిపాదన. దేశాన్ని ధ్వంసం చేస్తుంది. ఇందవల్ల మీ స్వప్నాలు చెల్లాచెదురవుతాయని ర్యాలీకి హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి మోదీ అన్నారు. ఈనెల 26వ తేదీన లోక్‌సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరుగనుంది. బుధవారం సాయంత్రంతో ఈ విడత పోలింగ్ ప్రచారానికి తెరపడింది.

## జగన్.. ఉత్తరాంధ్ర ద్రోహి

- అనకొండలా కొండలను మింగేశారు
- దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది
- ఎన్నికలు రాగానే నాటకాలు జగన్‌కు అలవాటు
- ఈసారి గులకరాయి డ్రామా ఆడాడు
- 4వేల వృద్ధాప్య పెన్షన్ ఒకటో తేదీనే ఇస్తాం
- ఉత్తరాంధ్ర, సుజల స్రవంతి పూర్తి చేస్తాం
- మెగా డీఎస్సీపైనే తొలి సంతకం
- నెల్లిమర్ల సభలో చంద్రబాబు ఘాటు విమర్శలు



2



## బిజెపిని వెన్నాడుతున్న ఓటమి భయం

- అందుకే రోజుకో అంశంతో గందరగోళం
- దేశాన్ని పదేళ్లుగా భ్రష్టు పట్టించారు
- ద్రవ్యోల్బణం, నిరుద్యోగంపై నిర్లక్ష్యం చేసిన మోడీ
- ఈ దేశం కోసం త్యాగం చేసిన కుటుంబం మాది
- వయనాడ్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ఘాటు విమర్శలు

**తిరువనంతపురం, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా రావనే నిరాశానిస్పృహలు బీజేపీలో కనిపిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నేత ప్రియాంక గాంధీ అన్నారు. ఆ కారణంగానే ప్రజా సంక్షేమంతో ఏమాత్రం సంబంధంలేని రోజుకో అంశాన్ని ఆ పార్టీ నేతలు లేవనెత్తుతు న్నారని ప్రియాంక తప్పుపట్టారు. ప్రజలకు అబద్ధాలు చెప్పడం, తప్పుదారిపట్టించడం, వారిని భయపెట్టడం వంటి స్థాయికి బీజేపీ నేతలు దిగజారారని విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ సీనియర్ నేతలపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడం, విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పిండం వంటి అంశాలపై దృష్టి సారించి ఉంటే ఈరోజు వేదకలపై ఇతర అంశాలు ప్రస్తావించాల్సిన అవసరమే వచ్చేది కాదని ప్రియాంక అన్నారు. ఏప్రిల్ 19న జరిగిన తొలి విడత ఎన్నికలు తమకు అనుకూలం లేవని బీజేపీ నేతలు గ్రహించినందునే కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం, దాడులు సాగిస్తున్నారని విమర్శించారు. ప్రధానితో సహా బీజేపీ అగ్రనేతల ప్రవర్తన చూసినప్పుడు ఎన్నికలు తమకు అనూకూలంగా లేవని వారు గ్రహించినట్టు కనిపిస్తోంది. వారంతో నిరాశానిస్పృహలతో కనిపిస్తున్నారు. అందుకే అసంబద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. 10 ఏళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి ఉంటే ఈరోజు వేదకలపై అసంబద్ధమైన ప్రస్తావనలు వచ్చేవి



కావు. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త అంశాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. అవేవీ ప్రజలకు ఉపయోగపడేవి కావు. ప్రజలకు అబద్ధాలు చెప్పి, తప్పుదారి పట్టించి, భయపడ్డే స్థితికి దిగజారేవారు కాదు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంపదం, నగలు, మంగళసూత్రాలను కూడా దోచుకుంటుందని ప్రధాన మంత్రి మోదీ చేసిన వ్యాఖ్యలను ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. ఈ దేశం కోసం తన తల్లి మంగళసూత్రాన్ని త్యాగం చేసిందని గుర్తుచేశారు. ఓట్ల కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# ఆళ్లగడ్డలో పుంజుకుంటున్న భూమా మార్క్

(మొదటి పేజీ తరువాయి)

పోతున్నారు. అలాంటి కుటుంబం నుండి రాజకీయ అరంగేట్రం చేసిన కుమార్తె, కుమారుడు మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, భూమా జగత్ విఖ్యాత రెడ్డి లకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు. తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని 2024 ఎన్నికలే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. వివరాల్లోకి వెళితే....

మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ రాష్ట్ర రాజకీయాల్లోనూ, భూమా విఖ్యాతరెడ్డి, జిల్లా రాజకీయాల్లో భూమా భార్గవ్ నాయుడు చాపకింద నీరులా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తూ నియోజకవర్గంలో తమదైన శైలిలో ప్రజలను ఆకట్టుకుంటూ వారి సమస్యలను బాగోగులను తెలుసుకుంటూ మేమున్నామంటూ ముందుకెళ్తున్నారు. ప్రతి వర్గంలోనూ వర్గ విబేధాలు ఉన్నప్పటికీ ఆళ్లగడ్డ ప్రజలు చూపు మాత్రం భూమా కుటుంబం ఉంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ జిల్లా వ్యాప్తంగా ఎండనకా వాననకా తెలుగుదేశం పార్టీ గెలుపు దిశ గా అడుగులు వేసింది. నాయకుల వెంట నడుస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకెళ్లారు.

**కుట్రలు పన్నినా... జైలు లో పెట్టించినా బెదరని భూమా అఖిల ప్రియ, భార్గవ్...**

యువగళం పాదయాత్రను ఫెయిల్ చేయాలని కొందరు కుట్రపన్ని భూమా అఖిల ప్రియ భార్గవ్ లపై పై తప్పుడు కేసులు వేయించి జైలులో పెట్టించారు. అయినా ఆమె బెదరలేదు. లోకేష్ యువగళం పాదయాత్రను ఆళ్లగడ్డలో ఫెయిల్ చేయాలని కొందరు పన్నినా కుట్ర ను భూమా అఖిల ప్రియ ఆమె భర్త భార్గవ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. జైల్లో ఉన్న భూమా అఖిలప్రియ భార్గవ్ తమదైన శైలిలో భూమా విఖ్యాత రెడ్డికు దిశా నిర్దేశం చేసి ఆళ్లగడ్డ లో నారా లోకేష్ యువగలం భారీగా ప్రజలు హాజరై గ్రాండ్ సక్సెస్ చేశారు. ఆ రోజే ఆళ్లగడ్డ ప్రజలు భూమా కుటుంబానిదే వచ్చే ఎన్నికల్లో విజయమని గ్రహించిన ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు భూమా దంపతుల మరియు సోదరుడు సమక్షంలో టిడిపి పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. ఎన్ని కేసులు పెట్టినప్పటికీ తగ్గకుండా తమదైన శైలిలో నియోజకవర్గంలో పలు టిడిపి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం తీసుకొస్తున్నారు.



**ఫలించని ప్రత్యర్థుల జిమ్మిక్కులు..**

ప్రత్యర్థులు భూమా కుటుంబం పై విష ప్రచారం చేసినప్పటికీ అవి ఫలించలేదు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రత్యర్థులకు వారికి సానుకూలంగా లేని వారిపై అధికార పార్టీ వైసీపీ నాయకులు కేసులు పెట్టించి పైశాచిక ఆనందంతో అధికారం అడ్డం పెట్టుకొని ఆస్తులు అంతస్తులు పెంచుకున్నారని. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలు భూమా కుటుంబానికే సంపూర్ణ మద్దతు తెలుపుతూ వచ్చే ఎన్నికల్లో వారికి అండగా ఉండి గెలిపించాలని ప్రతి గ్రామంలో గట్టిగానే ప్రజల పిలుపు వినబడుతోంది.

**విజయం దిశగా భూమా అఖిలప్రియ పయనం..**

**- టిడిపిలోకి భారీగా చేరుతున్న వలసలు**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను భూమా అఖిలప్రియ, భార్గవ్, విఖ్యాత్ రెడ్డి ప్రజల్లోకి వెళ్తూ వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆకర్షితులవుతున్నారు. అలాగే రోజురోజుకు పెద్ద యెత్తున టిడిపికి పార్టీలోకి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల నుండి వచ్చి చేరుతున్నారు. ఇది గమనించిన ప్రత్యర్థులు ఆ పార్టీ మండల నాయకులపై గ్రామ నాయకులపై మన పార్టీలో చేరకపోవడం ఏంటి అని ఒత్తిడి తేవడంతో ఆయా గ్రామాల నాయకులు అదే పార్టీలో ఉన్న కొందరిని తీసుకొచ్చి కండువా కప్పి వందలు, రెండు వందలు కుటుంబాలు చేరాయని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని, ప్రత్యర్థులు ఓటమి భయంతోనే ఇలా కొనసాగిస్తే కనీసం డిపాజిట్ అయిన కోల్పోకుండా ఉండటానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రత్యర్థులు ఓటమి భయంతోనే ఈ విధంగా చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చర్చికుంటున్నారు. ప్రత్యర్థుల పార్టీ కార్యకర్తలు నాయకులు చర్చించుకోవడంతో ఆ పార్టీ నాయకులు పార్టీ మారాలనే ఆలోచనలో ఉన్నప్పటికీ వారి సమస్యలను ఆసరాగా తీసుకొని వారి ఉనికిని చాటుకుంటున్నారని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఆళ్లగడ్డ ప్రజలు దీంతో టిడిపి పార్టీకి రోజు రోజుకు బలం చేకూరుతుంది. ఈ ఎన్నికల్లో విజయం దిశగా టిడిపి పార్టీ అభ్యర్థి ముందుకెళ్తున్నారు. ఇక టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయం ఖాయమని మరియు మహిళా కోటాలో మరోసారి మంత్రి కావడం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఎపి ఇంటిలిజెన్ చీఫ్‌గా కుమార్ విశ్వజిత్

- విజయవాడ సీపీగా పీహెచ్‌డీ రామకృష్ణ
- ఎన్నికల సంఘం ఆదేశాలతో నియామకం

**విజయవాడ, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ ఇంటెలిజెన్స్ డీజీపీ, విజయవాడ పోలీస్ కమిషనర్ పోస్టుల్లో కేంద్ర ఎన్నికల సంఘం కొత్త వారిని నియమించింది. ఇంటెలిజెన్స్ చీఫ్ గా కుమార్ విశ్వజీత్, విజయవాడ సీపీగా పీహెచ్‌డీ రామక్రిష్ణలను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు గురువారం ఉదయం 11 గంటలకల్లా ఈ బాధ్యతలు తీసుకోవాలని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ రెండు స్థానాల్లో ఇంతకుముందు వరకు ఉన్న అధికారులు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తున్నారన్న ఆరోపణలపై సీఈసీ ట్రాన్స్ ఫర్ చేసిన సంగతి తెలిసిందే. ఇంతకుముందు విజయవాడ సీపీగా కాంతి రాణా, ఇంటెలిజెన్స్ చీఫ్ గా పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. వారు అధికార పార్టీకి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. ఎన్నికల షెడ్యూలు వచ్చాక కూడా వైసీపీకి అనుకూలంగా ఈ ఇద్దరు ఉన్నతాధికారులు పని చేస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాయి. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కేంద్ర ఎన్నికల సంఘం నివేదిక కోరింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా విచారణ జరిపి.. నివేదికను సీఈసీకి అందించారు. ఆ నివేదిక ప్రకారం.. ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం మంగళవారం బదిలీ వేటు వేసింది. తక్షణమే వీరు విధుల నుంచి తప్పుకోవాలని.. ఎన్నికలు పూర్తయ్యేవరకూ వారికి ఎన్నికలకు సంబంధించిన విధులు ఏమీ అప్పగించొద్దని ఆదేశించింది. ఈ ఇద్దరు అధికారుల స్థానాల్లోనే తాజాగా వేరే అధికారులను నియమించింది. ఈ రెండు పోస్టుల్లో అధికారులను నియమించేందుకు ఒక్కో పోస్టుకు ముగ్గురి చొప్పున ఐపీఎస్ అధికారుల పేర్లను ఎన్నికల సంఘం కోరింది. బుధవారం (ఏప్రిల్ 24) మధ్యాహ్నం 3 గంటల్లోగా ప్యానల్ సమర్పించాలని సీఎస్ జవహర్ రెడ్డికి ఈసీ ఆదేశాలు ఇచ్చింది. ఇంటెలిజెన్స్ చీఫ్ పోస్టు కోసం అడిషనల్ డీజీ, అంతకంటే ఎక్కువ హోదా కలిగిన అధికారుల పేర్లే పంపాలని నిర్దేశిరచింది. సీఎస్ పంపిన పేర్లను పరిశీలించిన తర్వాత ఈసీ విశ్వజీత్ ను ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌కు ఎన్జీటి గ్రీన్ సిగ్నల్

- విద్యుత్ ఉత్పత్తికి తొలగిని అడ్డంకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి, కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. గత కొంత కాలం నుండి సిద్ధంగా ఉండి అనుమతులకోసం జెన్కో ఎదురు చూస్తోంది. అయితే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతి ఇవ్వడంతో ఇక విద్యుత్ ఉత్పత్తికి జెన్కో సన్నాహాలు చేస్తోంది. అయితే మొదటి విడతగా 800 మెగా వాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1600 మెగా వాట్ల విద్యుత్‌ను జెన్కో ఉత్పత్తి చేయనుంది. ఆ తర్వాత రెండవ విడతలో 800 మెగా వాట్ల మూడు యూనిట్లతో 2400 మెగా వాట్ల ఉత్పత్తి, మొత్తం గా 4000 మెగా వాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటయింది. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నల్లగొండ జిల్లా దామరచర్లలోని వీర్లపాలెంలో నిర్మించారు. 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి దీని సామర్థ్యం. రూ.30 వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ పవర్ ప్లాంటు దక్షిణ భారతదేశంలోని రెండో అతిపెద్ద విద్యుత్ కేంద్రం. ఈ ప్లాంట్ కు జూన్ 26, 2017లో కేంద్ర పర్యావణ శాఖ అనుమతి ఇచ్చింది. దీంతో రూ. 29వేల కోట్ల రూపాయతో జెన్కో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్ఈఎల్ నిర్మాణ బాధ్యతలను చేపట్టింది. నిర్మాణ పనులు పూర్తవుతుండగా ఈ ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి చేపడితే నల్లమల అభయారణ్యంలో ఉన్న ప్రాణులకు ముప్పు ఏర్పడుతుందని దీని అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ముంబయికి చెందిన కన్జర్వేటీవ్ యాక్షన్ ట్రస్ట్, విశాఖపట్నంకు చెందిన సమత అనే స్వచ్ఛంధ సంస్థ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆ ఎన్జీటీ యాదాద్రి అనుమతులపై స్టే విధించింది. వన్య ప్రాణులకు ఏర్పడే ముప్పుపై అధ్యయనం చేసి టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్జీటీ ఆదేశించింది. దీంతో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగింది. అనుకున్న గడువులో ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తి కాలేదు. కేంద్ర పర్యావరణ శాఖ జాప్యం చేస్తోంది.. టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ తో సంబంధం లేకుండా విద్యుత్ ఉత్పత్తికి అనుమతి ఇవ్వాలని జెన్కో.. గ్రీన్ ట్రిబ్యునల్ లో పిటిషన్ వేసింది. జెన్కో పిటిషన్ స్వీకరించిన గ్రీన్ ట్రిబ్యునల్ తాజాగా పర్యావరణ అనుమతికి అవసరమైన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ పై నివేదిక పంపాలని ఆదేశించింది. యాదాద్రికి ఎంత దూరంలో అంటే ఏరియల్ డిస్టెన్స్ ఎంత ఉందో తెలియజేయాలని జెన్కోను పర్యావరణ శాఖ ఆదేశించింది. ఆ ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీ శాఖ సైతం సర్వే జరిపి... అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ యాదాద్రి ప్లాంట్ కు 14.3 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు తెల్చి చెప్పింది. ఈ నివేదిక అనుసరించి కేంద్ర అటవీ పర్యావరణ శాఖ సానుకూలతను వ్యక్తం చేస్తూనే.. గతంలో పర్యావరణ అనుమతులకోసం ప్రజాభిప్రాయ సేకరణ చేశారని, అది కాకుండా మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేసి పంపాలని సూచించింది. విద్యుత్ శాఖకు ముఖ్య కార్యదర్శిగా సయ్యద్ ముర్తజా ఆలీ రిజ్వీ బాధ్యతలు చేపట్టడంతో యాదాద్రి అనుమతి వ్యవహారం వేగంగా సాగింది. తాజాగా కేంద్ర అటవీ పర్యావరణ శాఖ యాదాద్రి పవర్ ఎ÷−లాంట్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి ప్రాంట్ పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేస్తే మరో నాలుగు వేల మెగావాట్ల అదనపు విద్యుత్పత్తి అందుబాటులోకి రానుంది.

## గతంలోనూ ఇదే కూటమి పోటీ: సజ్జల

**అమరావతి, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

గత ఎన్నికల్లో ఇదే కూటమి పోటీ చేసిందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. అప్పుడు ఎంత రాచి రంపాన పెట్టారో ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. తాడేపల్లిలో ఆయన మీడియా మాట్లాడుతూ.. చంద్రబాబుకు ఎందుకు లొంగిపోయారో ఆలోచించుకోవాలని సూచించారు. చంద్రబాబు నాటకంలో పవన్‌ది చిన్న పాత్ర మాత్రమేనని సజ్జల ఎద్దేవా చేశారు.

## సర్వేపల్లి నుంచి సోమిరెడ్డి నామినేషన్

- అట్టహాసంగా కార్యక్రమం నిర్వహణ

**నెల్లూరు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

సర్వేపల్లి టీడీపీ అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమిరెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. కూటమి అభ్యర్థి నామినేషన్‌కు వేలాదిగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో వెంకటాచలం జాతీయ రహదారి జన సందోహంగా మారింది. నామినేషన్ వేసిన అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సర్వేపల్లి అభ్యర్థిగా రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. డమ్మీ అభ్యర్థిగా తన కోడలు శృతి నామినేషన్ దాఖలు చేశారన్నారు. పిలుపు ఇవ్వకపోయిన సర్వేపల్లి ప్రజలు వేలాదిగా తరలివచ్చారని తెలిపారు. మేనిఫెస్టో ద్వారా వంద హామీలు ఇచ్చిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మరన్నారు. మద్య నిషేధం, 45 ఏళ్లకే పింఛన్, కరెంటు చార్జీలు హామీలను విస్మరించిన జగన్ని ప్రజలు నమ్మరన్నారు. 99 శాతం హామీలు అమలు చేసాను అని జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల, అరాచకాల రాష్ట్రంగా జగన్ మార్చారని విరుచుకుపడ్డారు. ఐదేళ్ల దోపిడీపై ప్రతిఘటనకు బహుమానంగా తనపై 18 కేసులు పెట్టారని మండిపడ్డారు. నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ మందును ఎరులై పారిస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో కల్తీ మద్యం.. ఇప్పుటి ఎన్నికలు మద్యంతో చేయాలని కాకాణఇ చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకణి కల్తీ మద్యానికి బలి కావద్దని ప్రజలకు విన్నవించారు. సర్వేపల్లి ప్రజలు కాకాణికి ప్రతిఘటన సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారు.

## జగన్.. ఉత్తరాంధ్ర ద్రోహి

- అనకొండలా కొండలను మింగేశారు
- దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది
- ఎన్నికలు రాగానే నాటకాలు జగన్‌కు అలవాటు
- ఈసారి గులకరాయి డ్రామా ఆడాడు
- 4వేల వృద్ధాప్య పెన్షన్ ఒకటో తేదీనే ఇస్తాం
- ఉత్తరాంధ్ర, సుజల స్రవంతి పూర్తి చేస్తాం
- మెగా డీఎస్సీపైనే తొలి సంతకం
- మెల్లిమర్ల సభలో చంద్రబాబు ఘాటు విమర్శలు



**విజయనగరం, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

జగన్ పాలనలో దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జగన్.. ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. అధికారంలో వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో తెదేపా, జనసేన నిర్వహించిన ఉమ్మడి ప్రచార సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.4వేలు చొప్పున వృద్ధాప్య పింఛను ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దే అందిస్తామని ప్రకటించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక నాటకం ఆడటం జగన్‌కు అలవాటుగా మారిందని, ఈసారి గులకరాయి డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. నెల్లిమర్లలో కొండలన్నీ వైకాపా అనకొండ మింగిసింది. మేం వచ్చిన వెంటనే ఉత్తరాంధ్ర, సుజల స్రవంతి పూర్తి చేస్తాం. అతిపెద్ద ఇండస్ట్రియల్ హబ్‌గా ఈ ప్రాంతం తయారవుతుంది. మా సభలకు వస్తున్న స్పందన చూసి వైకాపా నేతల్లో ఆందోళన మొదలైంది. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైకాపా నేతలకు డిపాజిట్లు రావు. వైకాపా పాలనలో 160 దేవాలయాలపై దాడులు చేశారు. ఈ ఐదేళ్లలో ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టు తెచ్చారా? ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేశారా? ఉత్తరాంధ్ర బాగు కోసమే భోగాపురం విమానాశ్రయం తెచ్చాం. మేం ఉంటే భోగాపురం ఎయిర్‌పోర్టు ఇప్పటికే పూర్తయ్యేదని చంద్రబాబు అన్నారు. ఒక్కచాన్స్‌తో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి.. వైఎస్ జగన్ చరిత్ర హీనుడుగా మిగిలిపోయాడు. ఎంతో మంది నిరుద్యో గులు ఉపాధి లేక రోడ్డున పడ్డారు. వైసీపీ పాలనలో వలసలు మరింత పెరిగాయి' అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఆరోపించారు.తాము అధికారంలోకి వస్తే వలసలు నివారిస్తామని.. ఉపాధి మార్గాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నదుల అనుసంధానం తన కల అని.. వంశధార, బ్యారేజీ తదితర ప్రాజెక్టు లను పూర్తిచేసి ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తామని స్పష్టం చేశారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీని తరిమి కొట్టి.. సైకోను సాగనంపాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ తీరును, ఆ పార్టీ నేతల అక్రమాలను తూర్పారబట్టారు. తాము అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి పనులను, అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు చాలా నష్టపో యారు. వారిని లిక్కర్ షాపుల్లో కాపలాపెట్టారు. బదిలీలు కూడా సక్రమంగా చేపట్టలేదు' అని చంద్రబాబు పేర్కొన్నారు

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । ఏప్రిల్ । 25 । 2024


## హెచ్ఎంకి ఘన సన్మానం



**నేక్కొండ, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

మండలంలోని పనికర పాఠశాల హెచ్ఎం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మంగళవారం పాఠశాల చివరిదినం వేసవి సెలవులు పురస్కరించుకొని హెచ్ఎం సత్యనారాయణ ను హెచ్ఎం చార్జి స్వీకరించిన హెడ్మాస్టర్ డి.సుకన్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు సత్యనారాయణ అందించిన సేవలు మరువలేనివని పదవీ విరమణ పొందుతున్న హెడ్మాస్టర్ సత్యనారాయణ ను మేము ఆదర్శంగా తీసుకుని మా విధులు నిర్వహిస్తామని ఆమె అన్నారు. సీనియర్ ఉపాధ్యాయుని పి అనిత స్టాఫ్ సెక్రటరీ పి.శ్రీధర్, మాట్లాడుతూ పనికరలో ఆరు సంవత్సరాలు హెచ్ఎం గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న సత్యనారాయణ తన విధులను అంకిత భావంతో నిర్వహించాడని మునుముందు మేమందరం అంకితభావంతో నడుస్తామని ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని వారు అన్నారు. ఏడవ తరగతి విద్యార్థులు రాము మేఘన స్వాతి మాట్లాడుతూ హెచ్ఎం పదవీ విరమణ పొందడం మాకు ఎంతగానో బాధ వేసిందని ఆరు సంవత్సరాలు మాకు చక్కని విద్యా బోధన అందించారని ఆయనను మేము మర్చిపోలేమనీ సారు సూచనలను మేము క్రమం తప్పకుండా పాటించి ఉన్నత చదువులు చదువుకుంటామని వారు అన్నారు. అనంతరం హెచ్ఎం ను సన్మానించి మెమెంటోఅందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల శ్రీనివాస్, కే వెంకటేష్, సిబ్బంది నీలమ్మ, పూర్వ విద్యార్థులు రామ్ సంజయ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**చేన్నారావుపేట, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నారావు పేట మండలం బోజెర్వు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు బిక్షపతి-వనమాల దంపతుల కుమార్తె హరిత-రమేష్ ల నూతన వదు వరులను జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు మండల నాయకులతో కలిసి ఆశీర్వదించారు,వీరి వెంట వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,తాజా మాజీ ఉపసర్పంచ్ కుసుమ సతీశ్,పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకార్,సొసైటీ డైరెక్టర్ మల్లయ్య,బీరవెల్లి వీరన్న,సాంబరాజు,రమేష్,మేడి సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెండెం రామానంద్




**నర్సంపేట, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నారావుపేట మండలం ఎల్లాయగూడెం మాధవనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచాల శ్రీనివాస్ స్వర్ణ దంపతుల కూతురు దివ్యశ్రీ-నిఖిల్ ల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీ సీ సీ సభ్యులు పెండం రామానంద్, ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్,చిప్ప ఈశ్వర్, బిట్ల మనోహర్,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మోడల్ స్కూలు, కాలేజీ విద్యార్థుల విజయకేతనం




**పెబ్బేరు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

బుధవారం రోజువిడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు లో పెబ్బేరు ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు విజయ దుందుభి మోగించారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హిమజ 980 మార్కులు బైపీసలో రేణుక 981 మార్కులు ఎం ఇ సి లో విజయలక్ష్మి 895 సీఈసీ లో నాగజ్యోతి 913 లతో మరియు మొదటి సంవత్సరం ఎంపీసీలో శ్రీజ 462, బైపీసీలో కళ్యాణి 430 ఎంఈసిలో కవిత 478సీఈసీ లో హేమలత 391 మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రా యిస్ ఫాతిమా మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# స్వామి వారి జన్మ నక్షత్రంలో దర్శనం పూర్వజన్మ సుకృతం





- **రాయల్ కాప్స్ సభ్యులు....**
- **ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం...**

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిళం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు విశేష పూజలు నిర్వహించారు. స్వాతి సందర్భంగా నవ నరసింహ క్షేత్రాలను రాయల్ కాప్స్ ఆంధ్ర రాష్ట్ర గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు,ఏపీ, తెలంగాణ తెలుగు రాష్ట్రాల యూత్ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్(జర్నలిస్ట్), కాశి గారి మనోజ్,వేణు గోపాల్(రాహుల్), శిరివెళ్ల మండల రాయల్ కాప్స్ అధ్యక్షుడు బండి రామచంద్రుడు మాజీ సర్పంచ్ చౌటపల్లి పాములేటి, స్వాతి కాంప్లెక్స్ హరి, తదితరులు స్వామి వార్లను బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామీ వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామీ వారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. స్వామి వారి జన్మ నక్షత్రం లో దర్శనం పూర్వజన్మ సుకృతమని చెప్పారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని చెప్పారు.

## ఎపి సిఎం జగన్ ఓ సైకో

- **ప్రజల జీవితాలతో చెలగాటమాడే జలగ**
- **ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశాడు**
- **మహిళలతో ముఖాముఖిలో చంద్రబాబు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో గత కొన్ని రోజులుగా వినిపిస్తున్న పదం బటన్ నొక్కడం. తాను గత ఐదేళ్లలో ఎన్నో బటన్లు నొక్కి కోట్లాది మందికి లబ్ది చేశానని ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి సభలోనూ చెబుతున్నారు. ఎన్నికల్లో మీరు రెండు బటన్లు నొక్కాలని ప్రజలకు సీఎం జగన్ పిలుపునిస్తున్నారు. జగన్ బటన్ నొక్కడంపై ఏపీ మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు. అప్పులు తీసుకొచ్చి బటన్ నొక్కడం గొప్ప కాదని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపటం, సంపద సృష్టించడం గొప్ప విషయం అన్నారు. శ్రీకాకుళంలో బుధవారం నాడు మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ సీఎం వైఎస్ జగన్ పై నిప్పులు చెరిగారు. జగన్ ఓ సైకో అని, ప్రజల జీవితాలతో చెలగాటమాడిన జలగ అని చంద్రబాబు విమర్శించారు. ఒక్కఛాన్స్ అని రాష్ట్రాన్ని కోలుకోలేనంత నాశనం చేసిన వ్యక్తి జగన్, ప్రజల జీవితాలను తలకిందులు చేసిన దద్దమ్మ సర్కార్ జగన్ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, టీడీపీ మొదట్నుంచీ మహిళా పక్షపాతి అన్నారు. ఆడబిడ్డలకు టీడీపీ పుట్టినిల్లు అని, ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చింది టీడీపీ అని పేర్కొన్నారు. సొంత చెల్లికి ఆస్తి ఇవ్వకుండా అప్పు ఇచ్చిన వ్యక్తి జగన్ అని, తాను పెద్దకొడుకులా మీ కుటుం బాలకు సేవ చేస్తానన్నారు. వైసీపీ పాలనలో తాము ఎదుర్కొన్న కష్టాలను, తమ సమస్యలను చంద్రబాబుకు మహిళలు వివరించారు. మే 13న ఏపీలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు నేటి నుంచి 19 రోజులు మిగిలి ఉన్నాయి. మీ ఓటుతో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయాలి. గత ఐదేళ్లలో అప్పులు తీసుకురావడం, బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేయడం చేతకాలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక అమ్మకు వందనం ద్వారా ఒక్కో బిడ్డకు రూ.15 వేలు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం. అర్హులైన నిరుపేదలకు 2, 3 సెంట్లు భూమి ఇచ్చి, గృహాలు నిర్మిస్తాం. చేతకాని ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరిగింది. రాజధాని లేకుండా చేసిన ఘనుడు జగన్' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷ళిదలకు పింఛన్ గురించి మాట్లాడే అర్హత టీడీపీకే ఉందని, పెన్షన్లను మొదలు పెట్టిందే ఎన్టీఆర్ అని చంద్రబాబు గుర్తుచేశారు. రూ.200 పింఛన్ ను 2000 చేసింది తానేనని చెప్పారు. దివ్యాంగులకు నెలకు రూ.6000ల పింఛన్ ఇస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబ భవిష్యత్తుకు గ్యారంటీ లభిస్తుంది. సాకులు చెప్పి పేదలు, వృద్ధుల పింఛన్లు ఎగ్గొట్టే తరహా వ్యక్తిని తాను కాదన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# డోన్‌లో మంత్రి బుగ్గనకి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం ఖాయం"





- "మంత్రి బుగ్గన కి 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలు"
- "ప్యాపిలి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి బుగ్గన బావిపల్లి, ఎన్ రంగాపురం, కలచట్ల, ఎస్ రంగాపురం గ్రామాలలో పర్యటించిన మంత్రి బుగ్గన "
- "గ్రామాలలో పర్యటించిన మంత్రి బుగ్గన కి జననీరాజనం"
- "మంత్రి బుగ్గన కి మహిళలు మంగళహారతులు ఇచ్చి, ప్రజలు పూలమాలలు వేసి తమ గ్రామాలకు ఘనంగా ఆహ్వానం పలికారు"
- "మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి భారీగా స్పందన"
- "భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావడంతో అంగరంగ వైభవంగా కొనసాగిన మంత్రి బుగ్గన ప్రచార యాత్ర"
- "డోన్ నియోజకవర్గం లో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టాం - మంత్రి బుగ్గన "
- "డోన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేసాం - మంత్రి బుగ్గన
- "దేశంలో ఎక్కడా లేనివిధంగా 3 వేలు పెన్షన్ ఇంటి వద్దకే అందిస్తున్నాం - మంత్రి బుగ్గన "

**ప్యాపిలి, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం బావి పల్లె ఎన్ రంగాపురం కల చెట్ల ఎస్ రంగాపురం గ్రామాలలో బుధవారం రోజు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రసారం సందర్భంగా గ్రామాలలో తిరుగుతూ వైయస్సార్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు పథకాల గురించివివరించడం జరిగినది.గత ఐదేళ్లుగా పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరంతరం శ్రమించిందన్న మంత్రి సంక్షేమ పథకాలతో పాటు గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేశాం కాబట్టే నేడు ధైర్యంగా వెళ్లి ప్రతి ఒక్కరిని ఓటు అడగ గలుగుతున్నాం. రాజకీయాలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేసాం. కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేశాం.తెలుగుదేశం హయాంలో ధాన్యానికి కనీసం గిట్టుబాటు ధర కూడా రాలేదు టీడీపీ హయాంలో దళారులకు పెద్దపీట వేసి రైతుల ప్రయోజనాలకు గండి కొట్టాడని.. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర కంటే ఎక్కువ ప్రయోజనం చేకూర్చేలా చూసామని పేర్కొన్నారు. తాను ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ప్రస్తుత తరుణంలో రైతులు 30% అదనంగా 22 వేల నుండి 24 వేల వరకు తమ ధాన్యాన్ని అమ్ముకున్నారని తెలిపిన మంత్రి బుగ్గన కరోనా కష్టకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారిని పట్టించుకున్న తెలుగుదేశం నాయకుడే కరువయ్యాడు.కరోనా సమయంలో మృత్యువును సైతం లెక్కచేయకుండా ప్రజలకు అండగా నిలిచాం - మంత్రి బుగ్గన టీడీపీ లాంటి అభివృద్ధి నిరోధకుడు కావాలా.. మీకు అందుబాటులో ఉంటూ, ఎల్లవేళలా మీకు సేవలు అందించే మీ ఇంటి బిడ్డగా నేను కావాలో ఒక్కసారి ఆలోచన చేయండి.చంద్రబాబు అలివికాని హామీలు ఇచ్చి మరోసారి మోసం చేయడానికి సిద్ధపడుతున్నాడు. చంద్రబాబు 2014 ఎన్నికలలో అనేక రకాల హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశాడు.2014 ఎన్నికల్లో 607 హామీలు ఇచ్చిన చంద్రబాబు వాటిలో కనీసం 6 హామీలు కూడా అమలు చేయలేదు - మంత్రి బుగ్గన డ్వాక్రా రుణాల మాఫీ, రైతు రుణాలు మాఫీ తో పాటు ప్రతి కుటుంబానికి ఉద్యోగం లేదా నిరుద్యోగ భృతి తదితర అంశాల్లో చంద్రబాబు నిండా మోసం చేసాడు.వాలంటీర్ లు ఇళ్ల దగ్గరకు వెళ్లి పెన్షన్ లు ఇస్తుంటే చంద్రబాబు అడ్డుకున్నాడు జగన్ మోహన్ రెడ్డి గారు 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొని ప్రజలకు అండగా నిలిచాడు ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరితేనే ఓటు వేయమని ధైర్యంగా అడగగలిగిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అని పేర్కొన్న మంత్రి చంద్రబాబు కల్లబొల్లి మాటలు, సోమిరెడ్డి దొంగ ఏడుపులు నమ్మితే గత ఐదు సంవత్సరాలుగా ఇంటింటికి చేరుతున్న సంక్షేమ పథకాలు నిలిచిపోయి ప్రజలందరూ నష్టపోతారుఇచ్చిన హామీలను నిలబెట్టుకునే జగన్ మోహన్ రెడ్డి గారు కావాలా.. చెప్పి మోసం చేసేచంద్రబాబు కావాలా అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ శ్రీరామరెడ్డి, చిన్న సుంకయ్య, రజినీరెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,బోరా మల్లికార్జున రెడ్డి, సోమశేఖర్,యర్రగుంట్లపల్లి వెంకటేశ్వరెడ్డి, గుత్తి బలంజినేయులు, బి. రామమూర్తి, ఎమ్ జయరాముడు, ఏ. నాగరాజు, వైస్సార్ కొండయ్య, బోరెడ్డి రాము,టీ. పుల్లయ్య, పెద్దయ్య, వెంకటరంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సూగూరుసంస్థానమైన గ్రామంలో నూతన దేవాలయాలకు భూమి పూజ





- శిథిలావస్థకు చేరుకున్న రెడ్డి రాజుల కాలం నాటి దేవాలయాలు
- నూతన దేవాలయ దాతల సహకారంతో

**పెబ్బేరు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్) :**

రాజుల కాలంనాటి సంస్థానమైన,సూగూరు గ్రామంలోబుధవారం, ఒకే రోజు రెండు దేవాలయాలు శంకుస్థాపన,పూర్వం రెడ్డి రాజుల సంస్థానధీసుల పాలనలో సూగూరు సంస్థానంలో నిర్మించిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయం, శ్రీ జనార్ధన స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరుకునందున గ్రామ పెద్దల నిర్ణయం మేరకు నూతన దేవాలయాలు దాతల సహకారంతో నిర్మించడానికి ఈ రోజున శంకుస్థాపన చేయడం జరిగిందని, అదేవిధంగా సుగురు గ్రామానికి ఎంతో అద్భుతమైన ఘనచరిత్ర కలిగి ఉందని,శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు తెలిపినారు.ఇట్టి పూజా కార్యక్రమాలు రామకృష్ణ శర్మ నిర్వహించగా తాజ మాజీ సర్పంచ్ పెద్దికొట్ల వెంకటస్వామి,తోపాటు గ్రామ పెద్దలు,దేవాలయ కమిటీ సభ్యులు,మాజీ ఏం,పి,టి,సి ఆంజనేయులు, మాధవుడు, జయన్న శెట్టి, బుచ్చన్న యదవ్,వేణుగోపాల్, వెంకటేశ్ సాగర్, జనార్ధన్, వెంకటయ్య యదవ్, గోపాల్ యదవ్, రాములు యదవ్, వెంకటస్వామి యదవ్, నారయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భాన సర్పంచ్ మాట్లాడుతూ... ధన,వస్తు రూపేన మా గ్రామ ప్రజలతోపాటు వివిధ గ్రామ ప్రజలు,రాజకీయ నాయకులు, దాతలుగా పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన ఎలక్ట్రిషన్ కుమార్తె సునీత



**మిడుతూరు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో చదువుతున్న ఎలక్ట్రిషన్ నాగరాజు కుమార్తె సునీత తాజాగా విడుదలైన పదవ తరగతి ఫలితాలలో 475 మార్కులు సాధించి సత్తా చాటిందని హెచ్ఎం రవికుమార్ బుధవారం తెలిపారు. రవికుమార్ మాట్లాడుతూ ఇటీవలే తండ్రి మరణించిన తల్లి లలిత కూలి పనులు చేస్తూ విద్యార్థిని సునీత ను కష్టపడి చదివించిందని తల్లి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామంలోనే మొదటి స్థానం సాధించిందని ఆయన తెలిపారు. దీంతో యువ నాయకుడు దినేష్ విద్యార్థిని సునీత ను ప్రత్యేకంగా అభినందించారు.

## మాంటిస్సోరిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు






**నర్సంపేట, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట పట్టణం లోని మాంటి సోరి హై స్కూల్ లో బుధవారం రోజును ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను స్కూల్ కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరెస్పాండెంట్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2023-2024 సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు గాను ఈ గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగింది అని అన్నారు,అంతే కాకుండా విద్యార్థులను చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా మా ఉపాధ్యాయ బృందానికి మరియు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మా పాఠశాల ప్రత్యేకతలు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అలాగే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ప్రతి వారం వీక్లీ టెస్ట్ అని నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచానికి దీటుగా పిల్లలను తయారు చేయడమే మా పాఠశాల యొక్క ప్రత్యేకత అని తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మా పాఠశాలలో సీబీఎస్ఈ సెలబస్ తీసుకు వస్తున్నట్లు, అలాగే రాష్ట్రంలోనే ప్రతిభ కలిగిన మాస్టర్ మైండ్ సంస్థతో ఒప్పందం చేసుకుని విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు తోడ్పడే విధంగా మెడిసిన్, ఐఐటి రంగాల్లో మెరుగైన శ్రేణి కోసం విద్యార్థులను తయారు చేయడమే ముఖ్య లక్ష్యంగా ఉన్న ఏకైక విద్యాసంస్థ అని తెలిపారు. 2023 - 2024 సంవత్సర వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎక్సలెన్స్ సర్టిఫికెట్ తో పాటు వారి వారి ప్రోగ్రెస్ కార్డులను పాఠశాల చైర్మన్ మరియు అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ వినోద్ కుమార్ , కోటక్ మహేంద్ర బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి , పాఠశాల డైరెక్టర్ ఊర్మిళాదేవి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ఆకాష్, పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో మద్యం పట్టివేత

- శ్రీరంగాపూర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామంలో కుమ్మరి రాఘవేందర్ ఇంటిలో మద్యం అమ్ముతున్నారు అన్న నమ్మదగిన సమాచారం మేరకు అట్ట ఇంటిపై రైడ్ చేసి ఎనిమిది లీటర్ల మద్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది దీని విలువ అందాజ 8280 రూపాయల వరకు ఉంటుంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం | ఏప్రిల్ | 25 | 2024
జనరల్ న్యూస్ 05

# పాణ్యం నియోజకవర్గంలో నామినేషన్ కాదు..యుద్ధం

- వేలాది మంది జనంతో టీడీపీ అభ్యర్థి "గౌరు చరిత రెడ్డి"
- ప్రత్యర్థి గుండెల్లో గుబులు పుట్టించిన నామినేషన్ ర్యాలీ....
- నామినేషన్ పర్వం ముగిసింది..

**కర్నూలు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల చెక్ పోస్ట్ మేగాసిరి ఫంక్షన్ హాల్ లో టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అక్కడ నుండి భారీ ఎత్తున ప్రజలతో కలెక్టరేట్ వరకు గౌరు చరిత రెడ్డి బయలుదేరారు. అసంఖ్యాక ప్రజానీకం మధ్య%ౌా%ఉరకలు వేసే యువకుల కేరింతల నడుమ కదలివచ్చిన పసుపుదండు,తరలి వచ్చిన జనసైనికులు, భారతీయ జనతాపార్టీ సానుభూతిపరులందరి సమక్షంలో కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో పాణ్యం-138 అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పాణ్యం రిటర్నింగ్ అధికారి/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి నామినేషన్ పత్రాలు అందజేసిన పాణ్యం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి శ్రీమతి గౌరు చరిత రెడ్డి మరియు టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి నేడు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా చరిత రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గౌరు చరిత రెడ్డి మీడియా తో మాట్లాడుతూ ఈసారి దిమ్మతిరిగేలా గట్టిగా కొట్టబోతున్నామని, నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన పాణ్య%శీ% నియోజకవర్గం కుటుంబ సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు.



## నేడు టి.జి భరత్ నామినేషన్

**కర్నూలు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**



కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నేడు టి.జి భరత్ నామినేషన్ వేయనున్నారు. ఉదయం 8:30 గంటలకు పెద్ద మార్కెట్ వద్ద నుండి భారీగా ర్యాలీ చేపట్టనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ పెద్ద మార్కెట్, అంబేద్కర్ సర్కిల్, జిల్లా కోర్టు, కొత్తపేట నాలుగు రోడ్లు, శ్రీలక్ష్మి స్కూల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సాగుతుందని పేర్కొన్నారు. తెదేపా, జనసేన, బీజేపీ శ్రేణులు, టి.జి అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మత రాజకీయాలకు స్వస్తి పలకాలి..

- వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన బుధవారపేట యువకులు
- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

మత రాజకీయాలు పక్కనపెట్టి కర్నూలు అభివృద్ధి కోసం అందరూ ఏకం అవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారపేటలోని అమీన్ బాషా దర్గా ప్రాంతానికి చెందిన వాజిద్, బాషా, ఇమ్రాన్, తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము 40 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. కర్నూలు ప్రజల కష్టాలు తీర్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తాను రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. ప్రత్యర్థి పార్టీల నాయకులు ఎలాంటి విజన్ లేకుండా కేవలం కులం పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఉచిత ఇసుక విధానం అమలవుతుందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రామాంజనేయులు, నరసింహులు, క్రాంతి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల అరాచక ప్రభుత్వానికి చరమగీతం

**పిఠాపురం, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

ఐదేళ్ల అరాచక ప్రభుత్వానికి చరమగీతం పడేలా నామినేషన్ వేశానని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలు ఆశీర్వాదించారని.. ఎన్నికల్లో గెలుపు ఖాయం అన్నారు. పవన్ కళ్యాణ్ మంగళవారం నాడు పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన పవన్.. ప్రజలకు ప్రత్యేక నమస్కారాలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో 2047 తరానికి చాలా కీలకం అని పేర్కొన్నారు. ఏపీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే జనసేన తగ్గిందని.. బలమైన నేతల త్యాగాలు సైతం తప్పలేదన్నారు. 30 చోట్ల తమ అభ్యర్థులను విత్‌డ్రా చేయమని చెప్పినట్లు పవన్ తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వర్మ తన సీటును త్యాగం చేశారన్నారు. వర్మకు రానున్న కాలంలో మంచి స్థానం వచ్చేలా ప్రయత్నిస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలవబోతోందని పవన్ ధీమా వ్యక్తం చేశారు. తిమ్మిని బమ్మిని చేసైనా తిరిగి అధికారాన్ని దక్కించుకోవాలని సీఎం జగన్ అండ్ కో కలలు కంటోంది. గడిచిన ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదు కానీ మరో ఛాన్స్ ఇవ్వాలని ఏపీ ఓటర్లను ప్రాధేయపడుతోంది. ఆ పార్టీ ర్యాలీలు, సభలకు రాని జనాలు వచ్చినట్టు సొంత మీడియా, సోషల్ మీడియాలో చూపించుకుంటూ ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. అంతేనా టీడీపీ అధినేత చంద్రబాబును కుప్పంలో, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌ను పిఠాపురంలో ఓడిస్తామంటూ ఆ పార్టీ నాయకులు మేకపోతు గాంభీర్యంతో సవాళ్ల మీద సవాళ్లు విసురుతున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో వాస్తవిక పరిస్థితులు ఏమిటో.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి జనాల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో వైసీపీ బ్యాచ్‌కు అర్థమయ్యే రీతిలో జనసేనాని పవన్ కళ్యాణ్ నామినేషన్ వేశారు. జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ అదిరిపోయే రేంజ్‌లో పిఠాపురం నుంచి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఏ రేంజ్‌లో అంటే వైసీపీ శ్రేణులు ఉలిక్కిపడే రీతిలో నామినేషన్ వేశారు. భారీ బహిరంగ సభను తలపించేలా జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో వచ్చిన కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులతో రోడ్లు నిండిపోయాయి. మార్గం మొత్తం స్తంభించిపోయింది. ఆ స్థాయిలో జనాలు తరలిరావడంతో పిఠాపురంలో సీన్ ఏవిధంగా ఉందో అధికార పార్టీకి అర్థమయ్యేలా పవన్ చేశారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పవన్‌ను ఓడించడమే లక్ష్యంగా సీఎం జగన్ ప్రత్యేకంగా దృష్టి సారించారని, మంది మార్బలాన్ని అక్కడ రంగంలోకి దించాలని చాలా కథనాలు వెలువడ్డాయి. అయితే జగన్ పప్పులేవీ అక్కడ ఉడకబోవని నామినేషన్ ద్వారా పవన్ చాటి చెప్పారనే చర్చలు మొదలయ్యాయి.

## గులకరాయితో నాటకాలాడారు

**ప్రజలు వాస్తవాలు గ్రహించడంతో ఫలించని కుట్ర**
**ఎవరు మంచి బట్టలేసినా జగన్ సహించలేరు**
**అధికారంలోకి రాగానే శాంతిభద్రతలు పునరుద్ధరిస్తాం**
**నెల్లిమర్ల సభాలో జనసేనాని పవన్ కళ్యాణ్**

**విజయనగరం, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ తలకు గాయం ఘటనను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించాలని చూశారన్నారు. రాష్ట్ర ప్రజలు వాస్తవం గ్రహించడంతో వైసీపీ కుట్రలు ఫలించలేదన్నారు. గులక రాయితో ఎవరు కొట్టారో లేదా జగన్ కొట్టించుకున్నారో ప్రజలకే తెలుసన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ పోరాటం చేసిన చంద్రబాబులో వాడి, వేడి ఇంకా తగ్గలేదన్నారు. రాష్ట్రంలో ఎవరు నవ్వినా, ఎవరి దగ్గర డబ్బులున్నా, మంచి బట్టలేసుకున్నా జగన్ చూడలేరన్నారు. గొప్ప నేత చంద్రబాబుని జైల్లో చూసి చలించిపోయానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్రాలో వలసలు ఆగాలంటే పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. తమ ప్రభుత్వం రాగానే జూట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. రామతీర్థంలో రాముడు విగ్రహం తల నరికిన సందర్భాన్ని తాను ఇప్పటికీ జీర్ణంచుకోలేకపోతున్నానని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో బలమైన లా అండ్ ఆర్డర్‌ను తీసుకొస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చెల్లికి మళ్లీ పెళ్లి అన్నట్టు జగన్ వ్యవహరించారని ఆరోపించారు. చాళుక్యుల కాలంలో నవనందుల పాలన, జగన్ హింసా, నేరం, దోపిడి పాలన ఒకటేనని విమర్శించారు. తన సొంత ఛానల్‌లో డిజిటల్ పువ్వులు తప్ప, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య గురించి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తే గంటల వ్యవధిలో స్పందించారన్నారు. నది పేరు ఏదైనా జగన్‌కు తెలిసింది ఇసుక దోపిడి మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే తూర్పు కాపులను బిసి-ఎలో చేర్చేందుకు చొరవ తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. మే13వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఓటర్లు పోలింగ్ బూత్‌లో తమ ఓటు ద్వారా ఫ్యాన్ స్విచ్ ఆపేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## ఖమ్మం సీటు రామసహాయంకే కేటాయింపు

- కరీంనగర్లో వెలిచా పేరు ఖారరు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డి పేరుని ప్రకటించింది. కరీంనగర్ అభ్యర్థిగా వెలిచల రాజేందర్ రావు, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా మహ్మద్ వలీవుల్లా సమీర్ పేర్లను ప్రకటించింది. గురువారం నామినేషన్లకు తుది గడువు కావడంతో పేర్లను ప్రకటించారు. ఇందులో రామసహాయం, వెలిచాలు ఇప్పటికే నామినేషన్లు వేశారు.

## విడదల రజినికి అడుగడుగునా నీరాజనం..!

**అమరావతి, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా విడదల రజనీ పోటీ చేస్తున్నారు. అయితే.. ఎన్నికల ప్రచారం భాగంగా నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు విడదల రజిని. ప్రచారంలో అడుగడుగునా విడదల రజినికి ప్రజలు నీరాజనం పట్టారు. తమ మద్దతు విడదల రజినికే అంటూ నినాదాలు చేశారు. హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

## కరువు, వలసలకు కర్నూలు జిల్లా నిలయంగా మారింది

- టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం..
- పత్తికొండ టిడిపి అభ్యర్థి కే.ఈ శ్యామ్ కుమార్ నామినేషన్ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు

**పత్తికొండ, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

కరువు, వలసలకు నిలయంగా మారిన కర్నూలు జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు జిల్లా పత్తికొండలో పత్తికొండ టిడిపి అభ్యర్థి కే.ఈ శ్యామ్ కుమార్ నామినేషన్ కార్యక్రమంలో నాగరాజు పాల్గొన్నారు.. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 పార్లమెంట్ లలో అత్యధికంగా వెనుకబడిన పార్లమెంట్ కర్నూలు పార్లమెంట్ అని ఆవేదన వ్యక్తం చేశారు.. ఓ పక్క జిల్లాలో సరైన సాగు నీరు లేక పంటలు పండక ప్రతి ఏడాది రైతులు, రైతు కూలీలు వలసలు వెళ్తుంటే.. మరో పక్క పరిశ్రమలు లేక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు.. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జలాల్లో సాగు నీటి ప్రాజెక్టులు కట్టి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడంతో పాటు, చిన్న చిన్న పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యగ ఉపాధి అవకాశాలు కలిపిస్తామని హామీ ఇచ్చారు..ఇక పత్తికొండకు అప్పటి టీడీపీ హయాంలో కే.ఈ కృష్ణమూర్తి చేసిన అభివృద్దే తప్ప .. ఇప్పటి వైసిపి ఎమ్మెల్యే చేసింది ఏమి లేదన్నారు.. రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి ఎంపీగా తనను పత్తికొండ ఎమ్మెల్యే గా కే.ఈ శ్యామ్ కుమార్ ను గెలిపించాలని... ఎంపీ, ఎమ్మెల్యే గా తాము గెలిచిన వెంటనే ఇద్దరం జోడెద్దులు గా పని చేసిన పత్తికొండ అభివృద్ధికి కృషి చేస్తామని నాగరాజు తెలిపారు..అంతకు ముందు పత్తికొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సిఎం కే.ఈ కృష్ణమూర్తి, పత్తికొండ నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే ప్రత్యేక హెూదా సాధ్యం

- నామినేషన్ కార్యక్రమంలో పరిగెల మురళీకృష్ణ

**కర్నూలు, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):-**

షర్మిల నాయకత్వంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ అన్నారు. బుధవారం కర్నూల్ నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో తన నామినేషన్ను దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధ్యమన్నారు. అలాగే అనేక అభివృద్ధి పనులు కార్యక్రమాలు జరగాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.

## ఐపిఎస్ అధికాని వెంకటేశ్వరరావు కేసు

**అమరావతి, ఏప్రిల్ 24 (పీపుల్స్ మోటివేషన్):**

సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర రావు కేసు ఈనెల 29 కు వాయిదా పడింది. తనపై రెండవసారి సస్పెన్షన్ విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను వెంకటేశ్వరరావు ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారణకు రాగా...ఒకే ఆరోపణలపై రెండవ సారి ఎలా సస్పెండ్ చేస్తారని ప్రభుత్వ న్యాయవాదిని బెంచ్ ప్రశ్నించింది. వేరే అంశాలు ఏవీ నోట్గ÷ల్‌లో లేవని బెంచ్ పేర్కొంది. ఛార్జ్ షీట్ నాలుగుసార్లు వేయడాన్ని ఏ విధంగా సమర్థించుకుంటారు అని ప్రశ్నించింది. అడ్వకేట్ జనరల్ వాదనతో సంబంధం లేకుండా రికార్డ్ ఉందంటూ బెంచ్ వ్యాఖ్యలు చేసింది. పెగాసిస్, మీడియాతో మాట్లాడిన అంశాలపై ఏబీ వెంకటేశ్వర రావు స్పష్టంగా రిప్లై ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదని నిలదీసింది. పరిశీలించకుండా రెండవ సారి సస్పెండ్ చేయడం చట్ట విరుద్ధమని పేర్కొంది. అవే ఆరోపణలపై రెండవ సారి విచారణ ఏమిటంటూ ప్రశ్నించిన కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. కాగా.. ఏబీ వెంకటేశ్వరరావు గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర నిఘా విభాగం అధిపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల సమయంలో ఆయనపై వైసీపీ ఫిర్యాదులు చేయడంతో ఈసీ ఆయనను పదవి నుంచి తప్పించింది.


తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# చిరుధాన్యాలు తింటున్నారా..?



మిల్లెట్లు సూపర్ ఫుడ్స్, వీటిని చిరుధాన్యాలు అంటారు. జొన్న, రాగి, బార్లీ మొదలైనవి ఇందులో వస్తాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.చిరుధాన్యాల్లో కాల్షియం, ఐరన్, జింక్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్, విటమిన్–బి–6, 3, కెరోటిన్, లెసిథిన్ మొదలైన మూలకాలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది.చిరుధాన్యాలు శరీరంలో ఉండే ఎసిడిటీని అంటే యాసిడ్‌ను తొలగిస్తుంది. ఎసిడిటీ వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. చిరుధాన్యాల్లో ఉండే విటమిన్–బి3 శరీరం యొక్క జీవక్రియ ప్రక్రియను సరిగ్గా ఉంచుతుంది. చిరుధాన్యాలు టైప్–1, టైప్–2 డయాబెటిస్‌ను నివారించగలవు. ఉబ్బసం వ్యాధి రాకుండా చిరుధాన్యాలు మేలు చేసి శ్వాస సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. థైరాయిడ్, యూరిక్ యాసిడ్, మూత్రపిండాలు, కాలేయం వ్యాధులు, ప్యాంక్రియాటిక్ సంబంధిత వ్యాధులను అడ్డుకుంటుంది. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. శరీరంలోని ఫ్రీరాడికల్స్ ప్రభావాలను తగ్గించే యాంటీఆక్సిడెంట్ మూలకాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. వీటిలోని కెరాటిన్ ప్రోటీన్ కాల్షియం, ఐరన్, జింక్ జుట్టు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. గమనిక: చిట్కాలను పాటించే ముందు వైద్య నిపుణుడి సలహా అవసరం.

# చలికాలంలో బచ్చలి కూర తినొచ్చా?



మామూలుగా చలికాలంలో వాతావరణం చల్ల చల్లగా ఉంటుంది. దీంతో చాలామంది చలికి వేడివేడిగా ఏదైనా తినాలని అనుకుంటూ ఉంటారు. ఎక్కువ శాతం మంది మిర్చి బజ్జీలు, టీ లు, ఫ్రైడ్ రైస్ లు వంటివి తినడానికి ఇష్టపడుతూ ఉంటారు.అయితే శీతాకాలంలో ఇలా వేయించిన ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల త్వరగా బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే శీతాకాలంలో చాలామంది వ్యాయామం చేయడానికి బద్ధకిస్తారు. సోమరితనంతో శారీరక శ్రమ లేకపోవడం వలన ఊబకాయం వంటి సమస్యలు వస్తాయి. అయితే ఇటువంటి సమస్యలను తగ్గించుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. అందులో ముఖ్యంగా బచ్చలి కూర ఎక్కువగా తినడం వలన ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. బచ్చలి కూర అనేక రకాల పోషకాలను కలిగి ఉంటుంది. చలికాలంలో బచ్చలి కూర తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చలికాలంలో వచ్చే అనేక అనారోగ్య సమస్యల నుంచి కూడా రక్షిస్తుంది. శరీరంలో ఐరన్ లోపం ఉంటే ఆహారంలో బచ్చలి కూరను తీసుకోవడం వలన చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో ఐరన్ పొటాషియం లోపాన్ని సవరించడంలో బచ్చలి కూర బాగా ఉపయోగపడుతుంది. బచ్చలి కూర మాత్రమే కాకుండా ఆహారంలో ఇతర ఆకుపచ్చ కూరలను కూడా చేర్చుకోవచ్చు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు బచ్చలి కూరను తింటే రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. పాలకూరలో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల అది రక్తపోటు స్థాయిని సరిగ్గా ఉండేలా చేస్తుంది. అందుకే బచ్చలి కూరను తీసుకోవడం వలన గుండె సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. బచ్చలి కూరలో జియాక్సంతిన్, లూటిన్, బీటా కెరోటిన్ ఎక్కువగా ఉంటాయి. కంటి ఆరోగ్యం చక్కగా ఉండాలంటే బచ్చలి కూరను తప్పనిసరిగా తినాలి. బచ్చలి కూరలో విటమిన్ కె, పొటాషియం, విటమిన్లు ఖనిజాలు ఉన్నాయి. రోజుకు ఒక కప్పు బచ్చల కూరను తింటే ఎముకలు బలంగా తయారవుతాయి.

# చలికాలంలో జాగ్రత్త పడకపోతే..?

చాలామంది చలికాలంలో అనేక రకాల సమస్యలతో బాధపడుతూ ఉంటారు. మరీ ముఖ్యంగా చలికాలం వచ్చిందంటే అనేక రకాల ఇన్ఫెక్షన్ లు సోకడంతో రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. కాబట్టి చలికాలంలో ఆరోగ్యం విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. మరి ముఖ్యంగా ఆస్తమా రోగులు చలికాలంలో శ్వాస తీసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతారు. కొన్నిసార్లు ఈ సమస్య ప్రాణాంతకంగా కూడా మారుతుంది. ఆస్తమా వ్యాధిలో శ్వాసకోశ గొట్టాలలో వాపు ఉంటుంది. దీని కారణంగా శ్వాస మార్గం ఇరుకుగా, చిన్నదిగా మారుతుంది. దీంతో శ్వాస తీసుకోవడం చాలా కష్టం అవుతుంది. దీంతో పాటు దగ్గు సమస్య కూడా మొదలవుతుంది. ఛాతిలో నొప్పి, గురక, చాతిలో బిగుతూ ఉండడం వంటి సమస్యలు కూడా మొదలవుతాయి. కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువ. కలుషితమైన గాలి ఊపిరితిత్తులను పాడు చేస్తుంది. ఆస్తమా రోగులు పొరపాటున కూడా కాలుష్యం ఉన్న ప్రదేశానికి వెళ్లకూడదు. కాలుష్యం ఎక్కువగా ఉంటే పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రాణాలు ప్రమాదంలో పడవచ్చు. ఉబ్బసానికి గల కారణం ఇప్పటికీ పూర్తిగా తెలియదు. ఈ వ్యాధి ఎక్కువగా వృద్ధులు పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఆస్తమా రోగులు దుమ్ము, బురద, కాలుష్య ప్రాంతాలకు దూరంగా ఉండాలి. ధూమపానం అస్సలు చేయకూడదు. చల్లని ప్రదేశాలు, చల్లని నీరు త్రాగకూడదు. ఆస్తమా ఉన్నవారు బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. దుమ్ము ధూళి శ్వాస తీసుకోవడం ఇబ్బంది పడతాయి. ఇది ఆస్తమా వ్యాధిని ఎక్కువ పెంచుతుంది. ఇలా కాకుండా ఉండాలంటే శ్వాస వ్యాయామం చేయాలి. ధ్యానం ప్రాణాయామం వంటివి చేయాలి. కాబట్టి ఆస్తమా వ్యాధి ఉన్నవాళ్లు ఈ కాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే కొన్ని కొన్ని సార్లు ప్రాణాల మీదకు కూడా రావచ్చు.

# తేనే, నిమ్మరసం తీసుకుంటున్నారా..?




మనలో చాలామంది ఉదయం లేవగానే పరగడుపున తేనే నిమ్మరసం కలిపిన నీళ్లను తాగుతూ ఉంటారు. అధిక బరువు సమస్యకు చెక్ పెట్టడం కోసం అలాగే కొలస్ట్రాల్ సమస్యను తగ్గించుకోవడానికి ఇలా తేనే నిమ్మరసం కలిపిన నీళ్లను తాగుతూ ఉంటారు. ఈ రెండు కలిపిన నీళ్లను తీసుకోవడం వల్ల ఎంతో ఎఫెక్టివ్ గా పని చేస్తుంది. చాలామంది ఉదయం లేవగానే గోరువెచ్చని నీరు పరిగడుపున దాన్లో తేనె, నిమ్మ రసం కలుపుకొని తాగుతూ ఉంటారు. నిమ్మరసం, తేనె ఈ రెండిట్లోనూ సహజ సిద్ధమైన హీలింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. పాతకాలం నుండి నిమ్మరసం తేనెలను సహజ సిద్ధమైన వైద్యంలో వాడుతూ ఉంటారు.కాబట్టి పరిగడుపున తీసుకుంటే మంచిది అని అనుకుంటూ ఉంటారు. నిమ్మకాయలో ఆమ్లం ఉంటుంది. ఇది జీర్ణ ప్రక్రియలో సహాయపడి వ్యర్థాలను విషాలను బయటికి నెట్టివేయడంలో ఉపయోగపడుతుంది. దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలోని ఇన్ఫెక్షన్ ను తరిమికొడుతుంది. అలాగే శరీరం నుండి విషాన్ని బయటికి పంపించడానికి ఉపయోగపడుతుంది. పెద్దప్రేగు పనితీరును మెరుగుపరిచి కడుపును శుభ్రం అయ్యేలా చేస్తుంది. ఒకవేళ ఈ విధంగా తీసుకుంటే గ్యాస్ సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తాగిన తర్వాత కనీసం ఒక గంట వరకు కాఫీ లేదా టీ తాగకూడదు. తేనె వాడేటప్పుడు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. కంపెనీ తేనె కాకుండా ఆర్గానిక్ తేనె వాడితే చాలా మంచిది. జీర్ణం కానీ ఆహారం పేగు కణాలు చనిపోయిన బ్యాక్టీరియా ఉత్పత్తి కారణంగా తరచుగా మన కడుపులో లోపలి పొర పూస్తుంది. కావున ఆ పరిస్థితి ఉన్న వ్యాధులకు దారితీస్తుంది. గోరువెచ్చని నీటిలో నిమ్మకాయ తేనె కలిపి తీసుకోవడం వలన పేగు గోడలు ముఖ్యంగా పెద్దప్రేగు వచ్చే విషాలను బయటకు పంపిస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే పెద్ద ప్రేగు పక్షాలను జరుగుతుంది. దానివల్ల శరీరంలో పోషకాలను గ్రహించడానికి విషయాన్ని వదిలించుకోవడానికి ఉపయోగపడుతుంది. ప్రేగు కదిలికలను ఉత్తేజపరిచి తీసుకున్న ఆహారం బాగా జీర్ణం అయ్యేలా చేసి మలబద్ధకం సమస్య లేకుండా చేస్తుంది.

# దంతాలు తెల్లగా మెరిసిపోవాలంటే..!

ఆరోగ్యంతో పాటు దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాటిని శుభ్రం చేసుకోవడం అవసరం. దంతాల తెల్లబడటం కోసం ప్రజలు ప్రతిరోజూ పళు ్ళ తోముకుంటారు. రోజూ బ్రష్ చేసిన తర్వాత కూడా చాలా సార్లు దంతాల మీద పసుపు రంగు ఉంటుంది. దంతాలు పసుపు రంగులో ఉండటం ఇబ్బందిని కలిగిస్తుంది. ఇది మీ చిరునవ్వును పాడు చేస్తుంది. ఇటువంటి పరిస్థితిలో అందరి ముందు నవ్వడానికి సిగ్గుపడతారు. ఇవి దంతాలు, చిగుళ్లకు కూడా హాని కలిగిస్తాయి. రోజూ బ్రష్ చేసిన తర్వాత కూడా మీ దంతాలు పసుపు రంగులో ఉన్నట్లయితే మీరు ఈ రెమెడీస్ తో మీ పసుపు దంతాలను ప్రకాశవంతంగా మార్చుకోవచ్చు.

ఉప్పు- ఆవనూనె: మీ దంతాలు పసుపు రంగులో ఉండి రోజూ బ్రష్ చేసిన తర్వాత కూడా శుభ్రం కాకపోతే మీరు ఉప్పు- ఆవనూనెతో మీ దంతాలను శుభ్రం చేసుకోవచ్చు. నోరు, దంతాలలో హానికరమైన బ్యాక్టీరియాను చంపడానికి ఇది మంచి మార్గం. ఇది దంతాలకు నేచురల్ వైట్‌నర్‌గా పనిచేస్తుంది. దీని కోసం ఒక చెంచా ఉప్పులో రెండు చెంచాల ఆవాల నూనె కలపండి. వేలు లేదా బ్రష్ సహాయంతో దంతాల మీద రుద్దండి. ఇలా రోజూ చేయడం వల్ల కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. దంతాల పసుపు రంగును తొలగించడానికి సాధారణ పేస్ట్‌కు బదులుగా మీరు రాళ్ల ఉప్పు, లవంగాల పొడి, దాల్చిన చెక్క పొడి, లైకోరైస్ పొడి, కొన్ని వేప ఆకులతో పొడిని తయారు చేయవచ్చు. దీని కోసం అన్ని వస్తువులను ఒక్కొక్కటి ఒక చెంచా కలపండి. వాటిని మెత్తగా గ్రైండ్ చేసి పొడి చేసుకోవాలి. ఈ పొడిని ఒక బాక్సులో భద్రపరుచుకోండి. మీరు దీన్ని సాధారణ పేస్ట్‌కు బదులుగా ఉపయోగించవచ్చు. ఇది మీ దంతాలను శు భ్రపరుస్తుంది.

బేకింగ్ సోడా- నిమ్మకాయ: బేకింగ్ సోడా- నిమ్మరసం కూడా దంతాల నుండి మొండి పసుపు రంగును తొలగించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. దీని వాడకంతో దంతాలు ముత్యాల్లా మెరుస్తాయి. దంతాలను శు భ్రం చేయడానికి రెండు చెంచాల బేకింగ్ సోడాలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేయండి. మీ వేలితో మీ దంతాల మీద రుద్దండి. ఇది మీ దంతాలను శుభ్రపరుస్తుంది. ఇలా చేయడం వల్ల కొన్ని రోజుల్లోనే ప్రభావం కనిపిస్తుంది.



# శనగలు, ఖర్జూరం కలిపి తీసుకుంటే...

శనగలు, ఖర్జూరం రెండింటిలోను ఎన్నో పోషకాలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరం ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉండాలంటే మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. శనగలు,ఖర్జూరం కలిపి తీసుకోవటం వలన చర్మానికి అవసరమైన పోషకాలు అంది చర్మం ఆరోగ్యంగా మరియు కాంతివంతంగా ఉంటుంది. అలాగే వృద్ధాప్య ఛాయలు ఆలస్యం అవుతాయి. శారీరక బలహీనత,అలసట,నీరసం వంటి వాటిని తగ్గించి చురుకుగా ఉండేలా చేస్తుంది. వీటిలో ఐరన్ సమృద్ధిగా ఉండుట వలన రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది.రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనత సమస్యను తగ్గించటమే కాకుండా నీరసం,అలసట లేకుండా చేస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో బాధపడేవారికి మంచి ఆహారం అని చెప్పవచ్చు. ఈ రెండింటిలో ప్రోటీన్ తో సహ ఎన్నో పోషకాలు ఉండుట వలన శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి సీజనల్ గా వచ్చే సమస్యలు రాకుండా ఉంటాయి.రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉంటే వ్యాధులను తట్టుకొనే శక్తి ఎక్కువగా ఉంటుంది. వీటిలో కాల్షియం, ప్రోటీన్ మరియు కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉండుట వలన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. తక్కువ బరువు ఉన్నవారు తింటే వాటిలో ఉండే పోషకాలు ముఖ్యంగా కార్బోహైడ్రేట్ బరువు పెరగటానికి సహాయపడతాయి. శనగలు,ఖర్జూరం రెండింటినీ రోజులో ఎప్పుడైనా తినవచ్చు. ఇలా మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తింటే ఎటువంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటాము. శనగలు,ఖర్జూరం మనకు సులభంగానే అందుబాటులో ఉంటాయి. రక్తహీనత,తక్కువ బరువు ఉన్నవారికి చాలా బాగా సహాయపడతాయి.



# నెయ్యిలో వీటిని కలిపి తినండి ఎక్కువ లాభాలు..!

నెయ్యి.. ఇది మనందరికి తెలిసిందే. పాలతో తయారు చేసే పదార్థాల్లో ఇది కూడా ఒకటి. ఎంతో కాలంగా నెయ్యిని మనం ఆహారంలో భాగంగా తీసుకుంటున్నాము. నెయ్యితో రకరకాల తీపి వంటకాలను కూడా తయారు చేస్తూ ఉంటాము. నెయ్యితో చేసే వంటకాలు చాలా రుచిగా ఉంటాయి. అలాగే వంటల్లో కూడా మనం నెయ్యిని ఉపయోగిస్తూ ఉంటాము. నెయ్యి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే నెయ్యిని నేరుగా కాకుండా దానిలో ఇతర పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. నెయ్యితో కలిపి తీసుకోదగిన ఇతర పదార్థాలు ఏమిటి.. నెయ్యితో వీటిని కలిపి తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. నెయ్యిలో పసుపు కలిపి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. నెయ్యిలో పసుపును కలిపి తీసుకోవడం వల్ల శరీరం చల్లబడుతుంది. శరీరంలో మంట తగ్గుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వాతావరణ మార్పుల కారణంగా తలెత్తే సమస్యలు రాకుండా ఉంటాయి. సులభంగా బరువు తగ్గవచ్చు. అలాగే నెయ్యిలో పసుపు కలిపి తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో నొప్పులు తగ్గుతాయి. ఒక కప్పు నెయ్యిలో ఒక టీ స్పూన్ పసుపు, అర టీ స్పూన్ మిరియాల పొడి కలిపి రోజూ తీసుకోవడం వల్ల చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. అలాగే నెయ్యిలో మెంతులు కలిపి తీసుకోవడం వల్ల కూడా ఎంతో మేలు కలుగుతుంది. నెయ్యిలో మెంతులు కలిపి తీసుకోవడం వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. జీర్ణసమస్యలు రాకుండా ఉంటాయి. అదే విధంగా తులసి ఆకులను, నెయ్యిని కలిపి తీసుకోవడం వల్ల కూడా ఎంతో మేలు కలుగుతుంది. తులసి ఆకులను పొడిగా చేసి నెయ్యితో కలిపి తీసుకోవచ్చు. అలాగే తాజా ఆకులను కూడా నెయ్యితో కలిపి తీసుకోవచ్చు. నెయ్యితో కలిపి తులసి ఆకులను ఎలా తీసుకున్నా కూడా మనకు మేలు కలుగుతుంది. నెయ్యి తయారు చేసేటప్పుడు అందులో తులసి ఆకులు వేసి తయారు నెయ్యిని తయారు చేయాలి. ఇలా తులసి ఆకులు వేసి తయారు చేసిన నెయ్యిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు దరి చేరకుండా ఉంటాయి. షుగర్ అదుపులో ఉంటుంది. శరీరానికి మేలు కలుగుతుంది. ఇక యాలకులను, నెయ్యిని కలిపి తీసుకోవడం వల్ల కూడా మనకు మేలు కలుగుతుంది. యాలకులు, నెయ్యిని కలిపి తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. ఈ విధంగా నెయ్యిని ఇతర పదార్థాలతో కలిపి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం | ఏప్రిల్ | 25 | 2024



# పెళ్లికి రాకపోతే డబ్బులు కట్టండి..?

పెళ్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ప్రత్యేకమైనది. ఒంటరిగా సాగిపోతున్న జీవితానికి ఒక తోడు నీడను వెతుక్కుంటూ ఉంటారు ప్రతి ఒక్కరు. ఇక ఇలా పెళ్లితో తమ జీవితంలోకి వచ్చిన భాగస్వామితో కలకాలం ఎంతో సంతోషంగా ఉండాలని ఆశ పడుతూ ఉంటారు.అయితే తమ పెళ్లిని పది కాలాలపాటు గుర్తుండిపోయే విధంగా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆశపడుతూ ఉంటారు యువతీ యువకులు. ఈ క్రమంలోనే తెలిసి తెలియని బంధువులందరినీ కూడా పెళ్లికి ఆహ్వానించడం చేస్తూ ఉంటారు అని చెప్పాలి. అయితే ఆహ్వానించడం వరకు వధూవరుల బాధ్యత. కానీ పెళ్ళికి రావాలా వద్దన్నది బంధువుల ఇష్టం.. ఈ క్రమంలోనే ఇలా పెళ్లికి ఆహ్వానించినప్పటికీ కొంతమంది బంధువులు పెళ్లికి వెళ్లడానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపించరు. కొంతమంది ఎక్కువ పెళ్లిళ్లు ఉండడంతో ఇక కొన్ని పెళ్లిళ్లకు హాజరు అవడం లాంటివి చేయరు. మరి కొంతమంది వాళ్ళ పెళ్లికి ఏం వెళ్తాంలే అని లైట్ తీసుకుంటూ ఉంటారు. అయితే ఇలా ఆహ్వానించిన బంధువులు ఎవరైనా పెళ్లికి రాలేదు అంటే పోనీలే ఏదో పని ఉండి ఉంటుంది. అందుకే రాలేదు అని అనుకుంటూ ఉంటారు నూతన వధూవరులు. కానీ ఇక్కడ మాత్రం వధువు అలా ఆలోచించలేదు. పెళ్లికి పిలిచిన బంధువులు రాకపోతే ఫీజు కట్టండి అంటూ సీరియస్ అయింది. ఈ ఘటన ఆస్ట్రేలియాలో వెలుగులోకి వచ్చింది అని చెప్పాలి. ఒక ఆస్ట్రేలియన్ వధువు నో షో ఫీజు పేరుతో పెళ్లికి రాలేమన్న పదిమంది నుంచి డబ్బులు వసూలు చేయాలని అనుకుంది. తాను పెళ్ళికి ఏకంగా 12,426 డాలర్లు ఖర్చు చేశానని.. ఒకవేళ తాను ఆహ్వానించిన పదిమంది పెళ్లికి రాకపోతే ఒక వెయ్యి 336 డాలర్ల నష్టం వస్తుందని తెలిపింది. ఇక ఆరు నెలల ముందే అతిథులు వస్తామని చెప్పారు అంటూ సదరు వధువు తెలిపింది. ఇక ఆమె పెళ్లి మరో వారంలో జరగబోతుంది అన్నది తెలుస్తుంది. ఇలా తన పెళ్లికి రాకపోతే ఏకంగా ఆ బంధువుల నుంచి ఫీజులు వసూలు చేసేందుకు సిద్ధమైంది సదరు యువతి. ఈ విషయం తెలిసి ఈ కాన్సెప్ట్ ఏదో బాగానే ఉంది అని అనుకుంటున్నారు నెటిజెన్స్.



# 50 కిలోమీటర్లు పరిగెత్తితే బోనస్..?



ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి ఒక్కరికి కూడా అందుబాటులోకి వచ్చింది అన్న విషయం తెలిసిందే. దీంతో ప్రపంచ నలుమూలలో ఎక్కడ ఏం జరిగినా కూడా ఇట్టే తెలుసుకోగలుగుతున్నారు మనుషులు.అరచేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ తోనే ప్రపంచాన్ని చుట్టేయగలుగుతున్నారు అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇంటర్నెట్లో ప్రతిరోజు ఎన్నో ఆసక్తికర విషయాలు కూడా వెలుగులోకి వస్తూ ఉంటాయి. ఇలాంటి వాటిలో కొన్ని విషయాలు ప్రతి ఒక్కరిని కూడా అవాక్కయ్యేలా చేస్తూ ఉంటాయి అని చెప్పాలి. ఇక ఇప్పుడు మనం మాట్లాడుకోబోయేది కూడా ఇలాంటి తరహా ఘటన గురించే.సాధారణంగా కంపెనీలో పని చేసే ఉద్యోగులకు ఆయా కంపెనీ యాజమాన్యాలు ప్రోత్సాహకాలుగా అప్పుడప్పుడు బోనస్ లు అందించడం లాంటివి చేస్తూ ఉంటాయ్. ఇక మన దేశంలో అయితే పండగలకు లేదంటే ఇంకా మిగతా ఏదైనా ప్రత్యేకమైన రోజులకు.. ఉద్యోగుల పనితీరును బట్టి ఇలాంటి బోనస్ లు ఇవ్వడం చేస్తూ ఉంటారు ఇక ఇతర దేశాల్లో ఇక ఆయా ఉద్యోగుల పనితీరును బట్టి బోనస్ లు అందిస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. అయితే చైనాకు చెందిన ఒక సంస్థ మాత్రం పని తీరును బట్టి కాదు ఏకంగా పరిగెత్తడాన్ని బట్టి బోనస్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇది కాస్త ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారిపోయింది అని చెప్పాలి. చైనాకు చెందిన డాంగ్ పో అనే పేపర్ కంపెనీ ఉద్యోగులకు వినూత్నమైన రీతిలో బోనస్ ఆఫర్ను ప్రకటించింది. నెలకు 50 కిలోమీటర్లు పరిగెత్తిన వారికి ఫుల్ బోనస్ ఇస్తాము అంటూ ప్రకటించింది. 40 కిలోమీటర్లు పరిగెత్తిన వారికి 60 శాతం మంత్లీ బోనస్.. 30 కిలోమీటర్లు పరిగెత్తిన వారికి 30% బోనస్ అందించనున్నట్లు ప్రకటన చేసింది. అయితే ఎవరైనా ఉద్యోగులు 100 కిలోమీటర్లు పరిగెత్తితే ఇక ఫుల్ బోనస్ తో పాటు అదనంగా మరో 30% అందిస్తాము అంటూ తెలిపింది. ప్రతి ఏటా ఉద్యోగులకు ఇచ్చే బోనస్ విధానాన్ని రద్దుచేసి ఇక ఈ కొత్త విధానాన్ని తీసుకురావడం గమనార్హం. తమ ఉద్యోగులు ఫిట్ గా ఉండడం కోసమే ఇలాంటి నిర్ణయం తీసుకుందట. ఫోన్లో ఇన్స్టాల్ చేసిన కంపెనీ యాప్ ద్వారా ఇక ఉద్యోగులు ఎంత దూరం పరిగెడుతున్నారు అన్న విషయాన్ని కంపెనీ గ్రహిస్తుందట.

# 24 నిమిషాల తర్వాత బతికింది?


ఇటీవల కాలంలో టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్రపంచం మొత్తం పాకిపోయింది. సామాన్యుడు సెలబ్రిటీలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా సోషల్ మీడియాను ఒకే రీతిలో వినియోగించుకోగలుగుతున్నారు.

సెలబ్రిటీలకు సామాన్యులకు ఏదైనా తేడా ఉంది అంటే సోషల్ మీడియాలో ఉండే బ్లూ టిక్ అనే ఒక చిన్న గీతం మాత్రమే అని రీతిలో ప్రస్తుత పరిస్థితి ఉంది అని చెప్పాలి. అయితే ఈ సోషల్ మీడియా వల్ల ప్రపంచంలో ఎక్కడ ఏ మూలన ఏం జరిగినా కూడా తెలుసుకోగలుగుతున్నారు మనుషులు. ఇలా సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చే ఎన్నో ఘటనలు అటు హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటాయి అని చెప్పాలి. కొన్ని ఘటనలు అయితే అందరిని అవాక్కయ్యేలా చేస్తూ ఉంటాయి. ఇక ఇప్పుడు మనం మాట్లాడుకోబోయేది కూడా ఇలాంటి కోవలోకి చెందిన ఘటన గురించే. సాధారణంగా మనం లైఫ్ లో ఏదో ఒకసారి చచ్చి బతకడం అనే సామెత వింటూ ఉంటాము. ఏదైనా యాక్సిడెంట్ జరిగినప్పుడు లేదంటే ఇంకేదైనా వ్యాధి వచ్చినప్పుడు చావు చివరి అంచుల దాకా వెళ్లి బ్రతికినప్పుడు చచ్చి బతికాం రా బాబు అని అందరూ ఊపిరి పీల్చుకుంటూ ఉంటారు. చావు అంచుల వరకు వెళ్లి మళ్లీ ప్రాణాలతో బయటపడటం చాలా మంది విషయంలో జరుగుతుంది. కానీ చనిపోయిన తర్వాత మళ్ళీ బ్రతకడం అది కూడా ఏకంగా 24 నిమిషాల తర్వాత మళ్ళీ ప్రాణాలు రావడం అంటే అది సినిమాల్లో మాత్రమే జరుగుతుంది అనుకుంటారు అందరు. కానీ ఇక్కడ మాత్రం నిజంగానే జరిగింది. యూఎస్ కు చెందిన రచయిత్రి లారెన్ కెనడి చనిపోయి బ్రతికారు. తీవ్ర గుండెపోటు గురికావడంతో తొమ్మిది రోజులు ఐసియు లో ఉంచి చికిత్స అందించగా గుండె పూర్తిగా కొట్టుకోవడం ఆగిపోవడంతో డాక్టర్లు చనిపోయినట్లు ప్రకటించారు. కానీ 24 నిమిషాల తర్వాత ఆమె గుండె కొట్టుకోవడం మొదలైంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. ఇక దీని వైద్యశాస్త్రంలో లాజరస్ ఎఫెక్ట్ అని అంటారట.



# చర్మాన్ని ఫ్రెష్‌గా ఉంచే టిప్స్?

ఇక చలికాలం వచ్చిందంటే చాలు జబ్బులు చాలా ఈజీగా వస్తాయి. ఈకాలంలో గొంతు సమస్యలు బాగా పెరిగి, జలుబు, దగ్గు చాలా సులభంగా వస్తాయి. ఇక చర్మ సమస్యలు కూడా అమాంతం పెరుగుతాయి.పొడి చర్మం, నిర్జీవ చర్మం అనేది అసలు ఈ శీతాకాలంలో అతిపెద్ద సమస్యల్లో ఒకటి.పైగా హెవీ మాయిశ్చరైజర్లు కూడా చలికాలంలో చర్మాన్ని అంత ఆరోగ్యంగా మాత్రం ఉంచలేవు.అంతేగాక తరచూ క్రీమ్‌లను అప్లై చేయడం వల్ల చర్మం ముదురు రంగులో కనిపిస్తుంది.అందుకే ఈ చలికాలంలో మన చర్మం ఎల్లప్పుడూ తాజాగా అందంగా ఉండాలంటే ఖచ్చితంగా మంచి డైట్‌పై దృష్టి పెట్టాలి.సమతుల్య ఆహారం అనేది చర్మం తగినంత పోషకాలను పొందడానికి సహాయపడుతుంది.పైగా ఇది చర్మానికి సహజమైన కాంతిని ఇస్తుంది. అందుకే చలికాలంలో ఖచ్చితంగా నీరు ఎక్కువగా తాగాలి.ఎందుకంటే శరీరంలో పేరుకుపోయిన కాలుష్య కారకాలను నీరు బయటకు పంపుతుంది.ఇంకా ఇది మొటిమలు, దద్దుర్లు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే తగినంత నీరు తాగడం వల్ల చర్మం ఎప్పుడు హైడ్రేట్‌గా కూడా ఉంటుంది. ఇక చలికాలంలో దానిమ్మ విత్తనాలు తినడం వల్ల చర్మంపై యాంటీ మైక్రోబియల్ ప్రభావం ఉంటుంది. ఇది మొటిమల సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. అలాగే దానిమ్మ రసం తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ బయటకు వెళ్లి చర్మం తాజాగా మారుతుంది.అలాగే చలికాలంలో పాలకూర తినడం మర్చిపోకూడదు. పాలకూరలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ ఉంటాయి. ఈ హెర్బ్‌లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు చర్మంపై ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. చలికాలంలో ఈ పండు తింటే చర్మ సమస్యలు దరిచేరవు.శీతాకాలపు ఆహారంలో క్యారెట్‌లను చేర్చుకోవాలి. క్యారెట్‌లలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటిన్ ఇతర పోషకాలు ఉంటాయి. ఫ్రెష్ క్యారెట్ జ్యూస్ ప్రతి రోజూ తాగితే తాజా చర్మాన్ని పొందుతారు.




# ఈ బాలుడు మృత్యుంజయుడే?




విధి ఆడే వింత నాటకంలో మనుషుల జీవితాలు కేవలం కీలుబొమ్మల్లాంటివి మాత్రమే అని పెద్దలు చెబుతూ ఉంటారు అయితే నేటి జనరేషన్ జనాలు మాత్రం ఇదంతా ట్రాష్ అని కొట్టి పారేస్తూ ఉంటారు అని చెప్పాలి. కానీ వెలుగులోకి వచ్చే కొన్ని ఘటనల గురించి తెలిసిన తర్వాత మాత్రం పెద్దలు చెప్పింది నిజమే అనే భావన ప్రతి ఒక్కరికి కూడా కలుగుతూ ఉంటుంది. విధి ఆడే నాటకంలో మనుషుల ప్రాణాలు ఎప్పుడు ఎలా పోతాయి అని ఊహించడం కూడా చాలా కష్టం అని చెప్పాలి అంతా సాఫీగా సంతోషంగా సాగిపోతుంది అనుకుంటున్నా సమయంలో ఊహించని ఘటనలు ప్రాణాలు తీస్తూ ఉంటాయి.ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపుతూ ఉంటాయి అని చెప్పాలి. ఇంకొన్ని ఘటనల్లో ఇక దాదాపుగా ప్రాణాలు పోయాయి అని అందరూ ఆశలు వదిలేసుకున్న సమయంలో చిన్నచిన్న గాయాలతో బయటపడి ఇక ప్రాణాలు దక్కించుకోవడం లాంటి ఘటనలు కూడా జరుగుతూ ఉంటాయి అని చెప్పాలి. ఇక్కడ ఇలాంటిదే జరిగింది. ఏకంగా నాలుగు నెలల బాలుడు మృత్యుంజయుడు అంటూ అందరూ మాట్లాడుకుంటూ ఉండటం గమనార్హం. యుఎస్ లో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. టెన్ఏసి లో ఓ అద్భుత ఘటన జరిగింది. టోర్నడో బీభత్సానికి కొట్టుకుపోయిన ఒక నాలుగు నెలల బాలుడు సమీపంలోని చెట్టుపై ఇరుక్కుని ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే కొడుకు టోర్నాడోలో కొట్టుకుపోవడంతో తల్ల డిల్లిపోయిన ఆ తల్లి ఇక కళ్ళ ముందు కనిపించడంతో ఒక్కసారిగా ఆనందంతో మునిగిపోయింది టోర్నడం వేగానికి మా మొబైల్ ఫోన్ తో పాటు బాలుడు కూడా గాల్లోకి ఎగిరిపోయినట్లు తెలిపింది. బాలుడు తల్లి సిడ్నీ మూరే పది నిమిషాలు వెతుకులాట తర్వాత ఒక చెట్టుపై బాలుడు కనిపించాడు ఆమె చెప్పుకొచ్చింది. ఈ విషయం గురించి తెలిసి ఆ బాలుడు నిజంగానే మృత్యుంజయుడు అంటూ నేటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు

# జుట్టు సమస్యలు తగ్గాలంటే?

ఈ చలి కాలంలో ఖచ్చితంగా జుట్టు, చర్మ సమస్యలు కూడా పెరుగుతాయి. పొడై పోయిన జుట్టుకు చికిత్స అందించడానికి ఇంకా చర్మ సమస్యలను దూరం చేయడానికి కొన్ని నూనెలు ఉపయోగపడతాయి.ఇక చలికాలంలో చర్మం, జుట్టు సంరక్షణ కోసం ఈ కింది నూనెలను ఎంచుకోవచ్చు. ఇవి చర్మం, జుట్టు రెండింటికీ బాగా ఉపయోగపడతాయి. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మం పై పొరను ఏర్పరచి, చర్మం తేమను నిలుపుకునేలా చేస్తుంది. పొడి చర్మానికి ఈ నూనె చాలా మంచిది. చలికాలంలో కొబ్బరి నూనె జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఈ నూనె జుట్టుకు సహజమైన కండీషనర్‌గా పనిచేస్తుంది. కొబ్బరి నూనెను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చుండ్రును నియంత్రించడంలో సహాయపడుతుంది.అలాగే ఆలివ్ ఆయిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది చర్మ సమస్యలను తగ్గిస్తుంది. ఈ నూనెను జుట్టుకు అప్లై చేయడం వల్ల మూలాలు కూడా బలపడతాయి. జుట్టు రాలే సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే జుట్టును మృదువుగా మారుస్తుంది.ఇంకా బాదం నూనెలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఈ నూనె పొడి చర్మ సమస్యలతో పోరాడుతుంది. అలాగే చర్మానికి తేమను అందిస్తుంది. బాదం నూనెను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం రంగు మెరుగుపడుతుంది.

# ఈ తప్పులు చేసారంటే మొటిమలు కాయం..!

సాధారణంగా యుక్త వయసులోకి అడుగు పెట్టగానే మొదట పలకరించేవి మొఖంపై మొటిమలే.ఈ సమస్య మగవారిలో కన్నా స్త్రీలనే ఎక్కువ బాధిస్తుంది.దీనికి కారణం వయసు వచ్చే కొద్దీ బాడీలో వచ్చే చెంజెస్, మరియు హార్మోనల్ చెంజెస్ కలగడమే కాకుండా కొన్ని రకాల తప్పులు చేయడంతో మొటిమలు ఎక్కువగా వస్తున్నాయని చర్మ నిపుణులు చెబుతూన్నారు.దీని వల్ల వారి ముఖం అందవిహీనంగా తయారవుతోందని హెచ్చరిస్తున్నారు.అస్సలు స్త్రీలు ఎలాంటి తప్పులు చేయడం వల్ల మొటిమలను తెచ్చేకుంటున్నారో తెలుసుకుందాం పదండి.మేకప్ రిమూవ్ చేయకపోవడం..: సాధారణంగా ఫంక్షన్లనో,పార్టీలనో మేకప్ వేసుకుంటూ ఉంటారు.అలాంటప్పుడు ఒక్కొక్కసారి రాత్రి సమయం మించిపోయి అలానే పడుకుంటూ ఉంటారు.కానీ దీనివల్ల ఉన్న కెమికల్ ప్రొడక్ట్స్ తో స్కిన్ దెబ్బతిని మొటిమలు,మచ్చలు అధికమై,చర్మంపై గుంటలు గుంటలుగా పడటం,చర్మంపై దద్దుర్లు రావడం వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.కావున స్త్రీలు పడుకోబోయే ముందు కచ్చితంగా మేకప్ రిమూవ్ చేయడం చాలా ఉత్తమం. ఒత్తిడి కారణంగా..: చాలామంది ఒత్తిడి కారణంగా శరీరాకృతి మరియు ఆరోగ్యం దెబ్బతింటుందని అనుకుంటూ ఉంటారు.కానీ దీనివల్ల మొటిమలు మచ్చలు ఏర్పడతాయని చాలామందికి తెలియదు.కావున స్త్రీలు ఒత్తిడి తగ్గించుకోవడానికి తగిన యోగా,వ్యాయామం చేయడం ఉత్తమం.జంక్ ఫుడ్ తినడం..: అతిగా ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ క్యాండీలో చాక్లెట్లు అధికంగా తీసుకోవడం వల్ల మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.ఇంకా కొంతమందిలో అధిక సెబం కారి,ముఖం అందవిహీనంగా తయారవుతూ ఉంటుంది. కావున జంక్ ఫుడ్ కి వీరు కచ్చితంగా దూరంగా ఉండాలి. చీప్ మేకప్ కిట్స్ వాడడం..: తక్కువకే వస్తున్నాయి కదా అని,వాటిలో ఎలాంటి కెమికల్స్ ఉన్నాయో అనేది చూడకుండా మేకప్ ప్రొడక్ట్స్ వాడుతూ ఉంటారు.దీనివల్ల వారి చర్మ ఆరోగ్యం దెబ్బతిని మొటిమలు,మచ్చలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నీరు అధికంగా తాగకపోవడం..: నీరు అధికంగా తాగడం వల్ల మూత్రానికి వెళ్లాల్సి వస్తుందని అపోహతో చాలా మంది నీరు తీసుకోకుండా ఉంటారు.దీనివల్ల చర్మం డిహైడ్రేట్ అవ్వడమే కాకుండా, మొటిమలు,మచ్చలను కూడా ఏర్పరుస్తుంది.కావున ప్రతి ఒక్కరూ మూడు నుంచి నాలుగు లీటర్ల నీటిని తాగడం చాలా ఉత్తమం.కాబట్టి స్త్రీలు ఈ ఐదు తప్పులను చేయకుండా ఉంటే మొటిమల నుంచి చాలా వరకు దూరంగా ఉండవచ్చు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## లవ్‌మీ చిత్రం విడుదల వాయిదా




టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..ఏమవుతుందనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వల్ల సినిమా తేదీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరో కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మే 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: కీరవాణి, నిర్మాణ సంస్థ: దిల్‌రాజు ప్రొడక్షన్స్.ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో ఎన్నికల హంగామా, విపరీతమైన ఎండలు, దానికి తోడు ఐపీఎల్ క్రికెట్ మ్యాచులు ఒక దానితో పోటీ పడి మరోటి ఇలా చాలా అడ్డంకులు ఎదురవుతుండడంతో సినిమా చూడటానికి ప్రేక్షకులు వస్తారా అని చిన్న సందేహంతో వాయిదా వేసినట్టుగా తెలుస్తోంది. ఈ హడావుడి అంతా ముగిశాక మే 25న లవ్ మీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

## దేవరకొండతో ప్రశాంత్ నీల్ భేటీ

- సినిమా కోసమేనా అన్న ఊహాగానాలు



కెరీర్ పరంగా బిగ్గెస్ట్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల 'ఫ్యామిలీస్టార్'గా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆయన దృష్టి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్‌పైనే ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల హైదరాబాద్ వచ్చిన ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆయన్ని కలిశారు. దీంతో వీరిద్దరి కాంబోలో కొత్త ప్రాజెక్ట్ ఉండొచ్చని పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే, అందులో నిజం లేదని వాళ్ల టీమ్స్ క్లారిటీ ఇచ్చాయి.'సలార్'తో గతేడాది విజయాన్ని అందుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఘన విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా 'సలార్ శౌర్యంగపర్వం' రూపుదిద్దుకోనుంది. ఎపిక్ యాక్షన్ మూవీగా సిద్ధం కానున్న ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సలార్ 2' చివర్లో కనిపిస్తారని.. ఆయన రోల్ సినిమాలో ఆసక్తిగా ఉండనుందని టాక్. దీనిపై టీమ్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ కలిసింది కొత్త సినిమా కోసం కాదని.. 'సలార్ 2' కోసమేనని పలువురు అంటున్నారు.




## కార్తీ సర్దార్‌కు సీక్వెల్

పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తీ హీరోగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం 'సర్దార్'. 2022లో విడుదలై సూపర్ హిట్ జాబితాలో నిలిచింది. వసూళ్ల పరంగా రూ.100 కోట్లు సాధించింది. మినరల్ వాటర్ పేరుతో విక్రయించే తాగునీటిలో ఉండే శరీరానికి హాని కలిగించే అంశాలు, వాణిజ్య పరమైన రాజకీయాలను దర్శకుడు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఇందులో హీరో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా, రా ఏజెంట్‌గా నటించి, ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. యాక్షన్, థ్రిల్లర్ కోణంలో సాగిన ఈ చిత్రంలో రజీషా విజయన్, రాశీఖన్నా, లైలా,చుంకీపాండే ప్రధాన పాత్రలను పోషించగా జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 రూపొందనుంది. కార్తీజన్మదినం సందర్భంగా మే 25న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీపావళికి ఫస్ట్ లక్ రిలీజ్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ దఫా సినిమాలో డ్రగ్స్ అక్రమ రవాణాను ప్రధానాంశంగా చేసుకుని 'సర్దార్-2'ను తెరకెక్కించాలని దర్శకుడు పీఎస్ మిత్రన్ ప్లాన్ చేసినట్టు సమాచారం. ముఖ్యంగా సమాజానికి, యువతకు మాదకద్రవ్యాలు ఏ విధంగా హాని కలిగిస్తున్నాయే అంశంతో యవతలో చైతన్యం, అవగాహన కల్పించేలా ఈ కథను సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. అయితే, ఈ ప్రాజెక్టుపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.



## విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు ఈూ10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## దీపక్ పరంబోల్‌తో అపర్ణాదాస్ ఏడడుగులు

'ఆదికేశవ'తో తెలుగువారికి సుపరిచితురాలైన నటి అపర్ణాదాస్. హీరో సోదరి పాత్రలో నటించి, ఇక్కడి ప్రేక్షకులను అలరించారు. తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'మంజుమ్మెల్ బాయ్స్'తో ఇటీవల విజయాన్ని అందుకున్న మలయాళీ నటుడు దీపక్ పరంబోల్‌తో ఆమె ఏడడుగులు వేశారు. కేరళలోని గురువాయూర్ దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, సన్నిహితులు ఈ వేడుకకు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో తాజాగా నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'నాన్ ప్రకాశన్'తో నటిగా తెరంగేట్రం చేశారు అపర్ణాదాస్. 2019లో విడుదలైన 'మనోహరమ్' హీరోయిన్‌గా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే దీపక్ పరంబోల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి.. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లి చేసుకున్నారు. 2023లో విడుదలైన 'డాడా' అపర్ణాదాస్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె మలయాళంలో తెరకెక్కుతోన్న 'ఆనంద్ శ్రీబాల' కోసం వర్క్ చేస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com